Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 71 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం11-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

## ప్రణయ్ హత్య కేసులో ఎ-2కు ఉరిశిక్ష

- నిందితుడు సుభాష్ శర్మకు మరణశిక్ష విధించిన సెషన్స్ కోర్టు మిగిలిన
- ఆరుగురికి జీవితఖైదు ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా ఆరేళ్ల
- తర్వాత నల్లగొండ ఎస్‌సి, ఎస్‌టి న్యాయస్థానం సంచలన తీర్పు భారీ




నల్గొండ: నల్లగొండ జిల్లా, మిర్యాలగూడలో 2018 సెప్టెంబర్ 14వ జరిగిన ప్రణయ్ అనే యువకుడి హత్య కేసుకు సంబంధించి నల్లగొండ రెండో అదనపు సెషన్స్ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. అప్పట్లో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృ ష్టించిన పరువు హత్య కేసులో ఏ2 నిందితుడికి ఉరిశిక్ష వేయగా, మిగిలిన ఆరుగురికి జీవిత జీ విత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పింది. నిందితులందరికీ యావజ్జీవ శిక్షతో పాటు ఒక్కొక్కరికి పది వేల రూపాయల వంతున జరిమానా విధించిం ది. ప్రస్తుతం హైదరాబాద్‌లో హైడ్రా కమిషనర్, 2018లో నల్లగొండ ఎస్‌పి అయిన రంగనాథ్ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు జరిగింది. ఈ కేసును

# కెసిఆర్ చెల్లని రూపాయి

- అవసరమైతే ఢిల్లీలో ధర్నా
- అధికారం పోయిందన్నఅక్కసుతోనే కెటిఆర్ విమర్శలు
- పదేళ్లలో అప్పులు తప్ప వాళ్లుచేసిందేమీ లేదు
- పంటలుఎండితే ప్రతిపక్షాలు సంతోషపడుతున్నాయి
- కిషన్‌రెడ్డికి ధైర్యం ఉంటేచర్చకు రావాలి నేను, భట్టి సిద్ధం

హైదరాబాద్: స్టేటస్ గురించి కెటిఆర్ మాట్లాడుతున్నారు. అసలు కెటిఆర్ ఎవరు? ఆయన ఎక్కడి నుంచి వచ్చారంటూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మాజీ సిఎం కెసిఆర్ చెల్లని రూపాయని, కెటిఆర్ ఓ పిచ్చోడని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రి, కొడుకులిద్దరికి బ లుపు తప్ప ఏమీ లేదని ఆయన మండిపడ్డారు. అధికారం కోల్పోయిన అక్కసుతోనే కెటిఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరని, భయపడితే క్రైమ్ చేయర ని, అందుకే కెటిఆర్ భయపడనని అంటున్నారని సిఎం రేవంత్ ఆరోపించారు. కెటిఆర్ గురించి మాట్లాడటమే అనవసరమని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సోమవా రం విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ము ఖ్యమంత్రి మాట్లాడుతూ తాను రాష్ట్ర ముఖ్యమంత్రినని, కెసిఆర్ ఓడించింది తానేనని, కెసిఆర్‌ను గుండుసున్నా చేసింది తానేనని, కెసిఆర్‌ను బండకేసి కొట్టింది కూడా తానేనని, అడ్డగోలుగా మాట్లాడడంలో కెసిఆర్‌ను మించినవాళ్లు ఎవరున్నారని అన్నారు.



అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కెసిఆర్ అని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల లో అప్పులు, తప్పు లు తప్పా కెసిఆర్ ఏం చేయలేదని సిఎం ఆరోపించారు. అప్పుల విషయంలో కెసిఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడతామన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు దుర్మార్గులని, ఇలాంటి వారిని తాను ఎప్పుడూ చూడలేదని ఆయన

మిగతా 2లో

## సిఎం ఆమరణ దీక్ష చేయాలి



హైదరాబాద్: టిడిఆర్ బాండ్ల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెరలేపబోతున్నారని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టే ట్ బ్రోకర్లు ఉన్నారని, వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని అన్నారు. 1947 నుం చి దేశ చరిత్రలో అవినీతి మార్గంలో డబ్బులు సం పాదించడానికి అత్యధిక మార్గాలు తెలిసింది రేవం త్ రెడ్డి మాత్రమే అని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రికి ఇంత స్థాయిలో డబ్బులు సం పాదించడం తెలియదేమో అని వ్యాఖ్యానించారు. టిడిఆర్ బాండ్ల విషయంలో రేవంత్ రెడ్డి కొత్త తరహా దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ హయాంలో జిహెచ్‌ఎంసిలో 400 ఎకరాల భూమి టిడిఆర్ ద్వారా సేకరించామని, ఇప్పుడు సిఎంకు చెందిన

మిగతా 2లో

## శంషాబాద్ ఎయిర్‌పోర్టు కు ప్రతిష్టాత్మక అవార్డు




శంషాబాద్ ఎయిర్‌పోర్టు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్‌లో ఎయిర్‌పోర్టు సర్వీస్ క్వాలిటీ సర్వేలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి అవార్డు దక్కింది. 2024 సంవత్సరానికి గాను ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఏడాదికి 15 నుంచి 25 మిలియన్ల ప్రయాణీకులతో బెస్ట్ ఎయిర్‌పోర్టుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిలిచింది. ఎయిర్‌పోర్టు కౌన్సిల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు సర్వీస్ క్వాలిటీ ప్రోగ్రామ్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఎయిర్‌పోర్టు ప్యాసెంజర్స్ సంతృప్తికర స్థాయిని కొలవడానికి బెంచ్ మార్క్‌గా పరిగణిస్తారు. ఇది విమానాశ్రయాల పరిమాణం, ప్రాంతం, డెడికేటెడ్ స్టాఫ్, ఈజీఎస్ట్ ఎయిర్‌పోర్టు జర్నీ, డెడికేటెడ్ స్టాఫ్, ఎంజాయబుల్, క్లీనెస్ట్ ఎయిర్‌పోర్టు వంటి అంశాల ఆధారంగా ఎయిర్‌పోర్టుకి ర్యాంకింగ్స్ ఇస్తుంది. ఈ అవార్డు రావడం పట్ల శంషాబాద్ ఎయిర్‌పోర్టు సిఇఒ ప్రదీప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ఎయిర్‌పోర్టుకి బెస్ట్ రేటింగ్స్ ఇస్తున్న పాసెంజర్స్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటామని, అధునాతన టెక్నాలజీని, ఇన్నోవేషన్స్‌ని అందిపుచ్చుకుంటూ ప్రయాణీకులకు బెస్ట్ మెమొరీస్ ఇవ్వడమే తమ లక్ష్యమని సిఇఒ ప్రదీప్ అన్నారు.



## ఈ నెల12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలుబుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. బడ్జెట్ సమావేశాలు ఈ నెల 12న ప్రారంభమై 27 వరకు నిర్వహించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తొలి రోజు బుధవారం ఉదయం పదకొండు గంటలకు సభ ప్రారంభమవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. ఈ నెల 13 గురువారం సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది.ఆ మరుసటి రోజు 14న హోలీ పండుగ సెలవు దినం కావడంతో ఈ నెల 15 శనివారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయా, లేక శని, ఆదివారాలు సెలవు దినాలు మినహాయించి సోమవారం 17 నుంచి సమావేశాలు నిరవధికంగా కొనసాగే అవకాశం ఉందా అనేది తెలియాల్సి

## మహిళా సంఘాలకు వేల కోట్ల వడ్డీ సొమ్ము ఎగవేసింది మీరే:మంత్రి సీతక్క



రూపాయల వడ్డీలు చెల్లించకుండా మోసం చేసిన చరిత్ర మీదన్న సంగతి అప్పటి ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన హరీశ్‌రావు గుర్తుంచుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. గత ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు రూ.3,485 కోట్లు వడ్డీలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.409 కోట్లు మాత్రమే చెల్లించి మిగిలింది ఇవ్వకుండా నయవంచనకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మహిళా సంఘాల బ్యాంకు రుణాలకు ప్రజా ప్రభుత్వం వడ్డీలు చెల్లించడం లేదన్న మాజీ మంత్రి హరీష్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో సోమవారం మంత్రి మాట్లాడుతూ

మిగతా 2లో

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యంతో 540 మంది బందీలకు విముక్తి



ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ యువతకు విముక్తి లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ప్రయత్నం ఫలించింది. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మంది ఉన్నారు. వీరందరినీ 270 మంది చొప్పున రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేయగా సోమవారం 270 మందితో కూడిన తొలి విమానం థాయ్‌లాండ్ మై సోట్ నుంచి ఢిల్లీకి చేరుకుంది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుందని బండి సంజయ్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు.



## 15 నెలలు..రూ.1,50,000,00,00,000 అప్పు:ఎంఎల్‌సి కవిత

కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నదని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. 15 నెలల పాలనలో రేవంత్ రెడ్డి సర్కారు రూ. లక్ష 52 వేలకుపైగా అప్పులు చేసిందని ఎండగట్టారు. కానీ పేద ప్రజలకు ఒక్క మంచి పనీ చేయలేదని, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. మరి ఈ డబ్బులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. అప్పులు, ఖర్చులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని

మిగతా 2లో

# కెసిఆర్ చెల్లని రూపాయి

మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే వారు తీన్మార్ డాన్సులు చేస్తున్నారని, పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోషపడుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని, ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని ఆయన ప్రశ్నించారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని, జగన్‌ను ప్రగతిభవన్‌కు పిలిచి రాయలసీమ లిఫ్ట్ అనుమతి ఇచ్చింది కెసిఆర్ కాదా అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కెసిఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఎపితో ఈ తలనొప్పులు ఉండకపోయేద న్నారు. ప్రస్తుతం తెలంగాణలో కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని ఆయన అన్నారు.

కిషన్ రెడ్డి తానే మెట్రో తెచ్చానంటున్నారు. అసలు కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణలో జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని, కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుందని సిఎం ప్రశ్నించారు. మెట్రో తానే తెచ్చానని కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులు తెచ్చి ఉంటే, తానే స్వయంగా సన్మానిస్తానని సిఎం స్పష్టం చేశారు. కనీసం అఖిలపక్ష సమావేశానికి కూడా కిషన్ రెడ్డి రాలేదని, కేంద్రం నుంచి నిధులు తెస్తే తాము తిరస్కరించమా? అని ఆయన ప్రశ్నించారు.ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోదీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని రేవంత్ స్పష్టం చేశారు. రింగ్‌రోడ్డు అంటే పూర్తి వలయాకారంలో ఉండాలి, కానీ, సగం ఇచ్చి దానిని రింగ్ రోడ్డని ఎలా అంటారని? సిఎం రేవంత్ విమర్శించారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా, బిజెపి నేతలు హాజరుకాలేదని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్‌పై ఉన్న భయంతోనే కిషన్ రెడ్డి ఈ సమావేశానికి రాలేదేమోనని ముఖ్యమంత్రి రేవంత్ ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బిజెపి నేతలేనని సిఎం రేవంత్ మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపెండేరం తొడుగుతానని ఆయన పేర్కొన్నారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడడంలో బిజెపి వైఫల్యం చెందిందని సిఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్‌కు ఇచ్చారని, కానీ, తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ చెల్లించే పన్నులతో పోల్చితే, కేంద్రం నుంచి రాబట్టే నిధులు ఎంత తక్కువగా ఉన్నాయో ప్రజలకు అర్థమయ్యేలా చర్చకు రావాలని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. కిషన్ రెడ్డికి ధైర్యముంటే ఈ అంశంపై చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. తాను, సిఎం భట్టి విక్రమార్కతో సహా దీనిపై చర్చించేందుకు సిద్ధమేనని ఆయన ప్రకటించారు. అధిక నిధులు రాష్ట్రానికి తెచ్చినట్టు నిరూపిస్తే ఆయనకు సన్మానం చేస్తామని అన్నారు.

జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణకు అడ్డు పడుతుంది ఎంపి ఈటల రాజేందర్, లక్ష్మణ్‌లు కాదా అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నప్పుడు కేంద్ర అధికారులు కానీ, మంత్రులు కానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి చర్చించాలి కదా అని సిఎం రేవంత్ నిలదీశారు. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కూడా ఎందుకు కిషన్ రెడ్డి హాజరు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధినే అన్ని ప్రాంతాలకు విస్తరించాలని తాము భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని సిఎం ప్రశ్నించారు.పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ లేకుండా బిఆర్ఎస్ తప్పించుకుంది%ో

%పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీకి దిగకుండా తప్పించుకున్నది బిఆర్ఎస్ కాదా? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి నేతలు రాజకీయంగా తప్పించుకునేందుకు దొంగ దెబ్బ తీశారని ఆయన విమర్శించారు. మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను బిజెపి వ్యాఖ్యలతో పోల్చుతూ, రెండు ఒకటేనని సిఎం రేవంత్ కొట్టిపడేశారు. ఎపిలో వర్గీకరణ సమస్యపై ఏ విధమైన చర్యలు చేపట్టలేదని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును గతంలోనే పూర్తి చేసి ఉంటే కొండపల్లి ఘటనలో ప్రాణనష్టం జరిగేది కాదని రేవంత్ అన్నారు.తాము 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీకి పోతామని అందులో తప్పు ఏముందని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ఢిల్లీ వెళ్లడం వల్లనే హైదరాబాద్ అభివృద్ధికి అవసరమైన అనుమతులు రావడానికి సహాయపడిందని రేవంత్ అన్నారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బిఆర్ఎస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. సందర్భం వచ్చినప్పుడు తాము ఢిల్లీలో ధర్నా చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ స్పష్టం చేశారు. కెసిఆర్‌పై విమర్శలు చేయడానికి ప్రత్యేక హెూదా ఎందుకని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో తాను సరిపోనా అని ఆయన నిలదీశారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని ఎంఎల్‌సి అభ్యర్థుల ఎంపికను ఉద్దేశించి సిఎం తెలిపారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7.11 లక్షల కోట్లకు నెలకు రూ.6,500 కోట్లు అప్పులు కడుతున్నామని సిఎం రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండో పంట సాగు అంచనాకు మించి 55 లక్షల హెక్టర్లలో సాగు అయ్యిందని, అందుకే అక్కడక్కడ నీటి కొరత ఏర్పడిందని సిఎం రేవంత్ తెలిపారు. మేడిగడ్డ నీరు లేకుండానే అధికంగా పంటలను సాగు చేస్తున్నామని తాను చెప్పేది అంతా అధికారిక లెక్కనేనని ముఖ్యమంత్రి వివరణ ఇచ్చారు.%మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవమే, కానీ, ఆయన బిజెపి నాయకుడిలా మాట్లాడితే ఎలా అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. గతంలో ఎప్పుడో ఇచ్చిన నోటిఫికేషన్‌లకు ఇప్పటి ఎస్సీ వర్గీకరణ వర్తించదని, ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని ఆయన వివరించారు. తాను వర్గీకరణ చేస్తే ఎలా అన్యాయం జరిగిందని ఆయన నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తనకు తెలియదని ఆయన వ్యాఖ్యానించారు.

కులగణన ప్రభావమే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్‌రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ వాళ్లు మూసేసిన ధర్నా చౌక్ తాము తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని సిఎం రేవంత్ వెల్లడించారు. ప్రాజెక్టుల మీద లోన్ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని సిఎం రేవంత్ చెప్పారు. ప్రాజెక్టులన్నీ బడ్జెట్ పరిమితిలో ఉంటాయన్నారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ సహాయక చర్యలు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో ఎ-2కు ఉరిశిక్ష

దర్యాప్తు చేస్తూ సాక్ష్యాధారాలు సేకరించడంలో, నిందితులు ఎక్కడికీ పారిపోకుండా పో లీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.అంతే పకడ్బందీగా విచారణ చేపట్టారు. ప్రణయ్ హ త్య కేసులో ఏ1 మారుతీరావు, ఏ2 బిహార్‌కు చెందిన సుభాష్ శర్మ, ఏ3 అస్గర్ అలీ, ఏ4 అబ్దు ల్లా బారి, ఏ5 ఎంఎ కరీం, ఏ6 శ్రవణ్ కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాంలను దోషులుగా కోర్టు గు ర్తించి తుది తీర్పు ప్రకటించింది. ఈ కేసు విచారణ కొనసాగుతున్న సమయంలోనే ప్రధాన నిం దితుడు, అమృత తండ్రి మారుతీరావు బెయిల్‌పై బయటకు వచ్చినా మానసికంగా ఒత్తిడికి గురై 2020 మార్చి 7న హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ఆర్య సమాజ్ భవన్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసుకు సంబంధించి నిందితులం తా 2019లో బెయిల్ పై విడుదలయ్యారు. ప్ర ణయ్ హత్యపై అప్పటి ఎస్‌పి రంగనాథ్ 1600 వందల పేజీల ఛార్జిషీట్ నమోదు చేశారు. ఈ కేసులో ఎ2 సుభాష్ శర్మ, ఎ3 అస్గర్ అలీ విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్ పై విడుదలై కోర్టు విచారణకు హాజరయ్యారు. తీర్పు వెలువడిన తర్వాత భారీ బందోబస్తుతో దోషులందర్నీ జైలుకు తరలించారు.

%నల్లగొండ జిల్లా, మిర్యాలగూడలో 2018లో ప్రణయ్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ఇది పరువు హత్య కావడంతో అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. మిర్యాలగూడకు చెందిన మారుతీరావు కూతురు అమృత, అదే గ్రామానికి చెందిన ప్రణయ్ పాఠశాల వయస్సు నుంచి ప్రేమించుకున్నారు. 2018లో వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. తన కుమార్తె కులాంతర వివాహం చేసుకుందన్న కోపంతో ఆమె తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్‌తో 2018 సెప్టెంబర్ 14వ తేదీన ప్రణయ్‌ని హత్య చేయించాడు. మృతుడు ప్రణయ్ తండ్రి బాలస్వామి ఇచ్చిన ఫిర్యాదుతో 8 మందిపై 302 ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు, ఆర్మ్ యాక్ట్ సెక్షన్ల కింద మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏ 6 నిందితుడు శ్రవణ్ కుమార్తె స్ఫూర్తి ఆత్మహత్యాయత్నం

తమ నాన్నకు అన్యాయంగా శిక్ష విధించారని ప్రణయ్ హత్య కేసులో ఏ 6 నిందితుడిగా ఉన్న తిరునగర్ శ్రవణ్ కుమార్తె స్ఫూర్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సోమవారం తీర్పు ఉండడంతో ఆమె తల్లితోపాటు కోర్టు వద్దకు వచ్చింది. కోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఆమె పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునేందుకు ప్రయత్నం చేసింది. చుట్టూ ఉన్నవారు ఆమె ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. 'ఈ కేసులో ప్రథమ ముద్దాయిగా ఉన్న తిరునగరు మారుతీ రావు సోదరుడే శ్రవణ్ అని, తమ పెదనాన్న చేసిన తప్పునకు తమ నాన్నను అన్యాయంగా బలిచేశారని, ఆయన ఎలాంటి తప్పు చేయలేదని శ్రవణ్ కుమార్తె స్ఫూర్తి రోదించింది. మీడియా అతి ప్రచారం వల్లే అమాయకుడైన తన తండ్రి దోషిగా నిలబడాల్సిన పరిస్థితి తలెత్తిందని ఆరోపించింది.

# సిఎం ఆమరణ దీక్ష చేయాలి

నలుగురు వ్యక్తులు హైదరాబాద్‌లో విచ్చలవిడిగా టిడిఆర్‌ను కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పె రిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని పే ర్కొన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఎంఎల్‌సి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా సోమవారం బిఆర్ఎస్‌ఎల్‌పి కార్యాలయంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి అ భ్యర్థి దాసోజు శ్రవణ్, ఇతర పార్టీ నేతలతో కలిసి కెటిఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా కెటిఆర్ పలు అంశాలను ప్రస్తావించారు. దాసోజు శ్రవణ్‌ను 2023లోనే కెసిఆర్ ఎంఎల్‌సిగా నామినేట్ చేస్తే అప్పుడు గవర్నర్, బిజెపి నేతలు ఆపారని పేర్కొన్నారు. పట్టుబట్టి బిజెపి ఆపిందని అన్నారు. ఇప్పుడు తిరుగులేని సమాధానంతో కెసిఆర్ ఎంఎల్‌ఎ కోటాలో అవకాశం కల్పించారని తెలిపారు. ఆయన గతంలో టిఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎంఎల్‌సి అయ్యేవారని చెప్పారు. ఎంఎల్‌ఎల భేరసారాలకు అవకాశం ఇవ్వకూడదని ఉద్దేశంతోనే అదనపు అభ్యర్థిని ఈ ఎంఎల్‌సి ఎన్నికల్లో నిలపలేదని తెలిపారు.గతంలో కాంగ్రెస్ చేసినట్లుగా ఎంఎల్‌ఎలను కొనుగోలు చేసి పదవులు దక్కించుకోవాలని దుర్మార్గపు ప్రయత్నం తమ పార్టీ విధానం కాదని స్పష్టం చేశారు అందుకే ప్రస్తుత రాజకీయ పరిణామాలు సభలో ఉన్న బలాల మేరకు ఒక అభ్యర్థిని నిలిపామని తెఇలపారు.టిడిఆర్‌పై సిఎం శ్వేత పత్రం విడుదల చేయాలి : రాబోయే రోజుల్లో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్(ఎఫ్ఎస్ఐ)ని నియంత్రిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఆ ప్రకటన తర్వాత ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడతారని కెటిఆర్ ఆరోపించారు. టిడిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి త్వరలో హైదరాబాద్ నగరంలో ఎఫ్ఎస్ఐ పైన పరిమితులు విధించబోతున్నారని, ఆలోగా హైదరాబాదులో ఉన్న టిడిఆర్ హక్కులను రేవంత్ రెడ్డి ముఠా కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇప్పుడు అతి తక్కువ రేట్లకు కొని ఎఫ్ఎస్ఐ పరిమితి విధించగానే డిమాండ్ పెంచి అవే టిడిఆర్ లని అత్యధిక రేటుకి అమ్ముకోబోతున్నారని ఆరోపించారు. టిడిఆర్ ఇన్‌సైడర్ కుంభకోణం ఇడి విచారణకు అర్హమైనదని చెప్పారు. బిజెపి నేతలు రేవంత్‌ను కాపాడుతున్నారని ఆరోపించారు. అరెస్ట్ చేయకూడదనే సిఎం ప్రధాని మోదీని రేవంత్ పొగుడుతున్నారని, కిషన్‌రెడ్డి అమాయకుడు కాబట్టే విమర్శిస్తున్నారని అన్నారు. 15 నెలలుగా బిజెపితో కలిసి పనిచేస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. 15 నెలలుగా బిజెపితో కలిసి పనిచేస్తున్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఏం తెచ్చారో చెప్పాలని నిలదీశారు. ప్రధానిని రేవంత్ రెడ్డి వేరే అంశాల్లో కలిశారని, శ్రీధర్ బాబును బయటకు పంపి మాట్లాడుకున్నారని ఆరోపించారు. బిజెపి సోషల్ మీడియాలో ఎక్కువ సొసైటీలో తక్కువ అని వ్యాఖ్యానించారు. బిజెపి ఒక్క రోజైనా ప్రజా సమస్యలపై పోరాటం చేసిందా..? అని ప్రశ్నించారు. తెలంగాణాలో ఆర్ఆర్‌టాక్స్ నడుస్తోందని అన్న ప్రధాని మోదీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మీద మోదీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడు అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ఒకే తాను ముక్కలు అని, ఇద్దరూ కలిసి దొంగాట ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు విమర్శించుకుంటున్నారని, ఇదంతా అటెన్షన్ డైవర్షన్‌లో భాగమే అని పేర్కొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి మాట ఢిల్లీలో చెల్లుబాటు కావడం లేదనేందుకు ఎంఎల్‌సిల ఎంపికనే నిదర్శనమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా మంత్రివర్గాన్ని విస్తరించుకోవడం లేదని విమర్శించారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ కాంగ్రెస్‌లో బిజెపికి కోవర్టులు ఉన్నారని అన్నారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డిని ఉద్దేశించే రాహుల్‌గాంధీ అలా అని ఉండవచ్చని పేర్కొన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని ఆరోపించారు. స్ట్రాంగ్ లీడర్లను బిజెపి, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారని, 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు.

అసెంబ్లీ సమాశాల సందర్భంగా డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా ఫార్ములా- ఈ రేసు కేసు వ్యవహారంలో ఈ నెల 16 నుంచి 27 వరకు తనను మరోమారు విచారణకు పిలుస్తారని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ఫార్ములా -ఈ కోసం రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పంటున్న ముఖ్యమంత్రి, రూ.200 కోట్లతో మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందో చెప్పాలని అడిగారు. నిరుటితో పోలిస్తే రాష్ట్ర ఆదాయం రూ.26 వేల కోట్ల లోటుకు వెళ్లిందని, ఈసారి రూ.40వేల కోట్ల బడ్జెట్‌ను తగ్గించి రివైజ్డ్ ఎస్టిమేట్స్ పెడతారని కెటిఆర్ తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కెసిఆర్ హాజరవుతారని కెటిఆర్ వెల్లడించారు. గవర్నర్ ప్రసంగం కార్యక్రమానకి హాజరవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలు అని పేర్కొన్నారు. కెసిఆర్ సభకు హాజరై కాంగ్రెస్ నేతల అబద్ధాలు, దూషణలు పడాలా..? అని ప్రశ్నించారు. ఇటువంటి నేతలు ఉన్న సభకు కెసిఆర్ రావాల్సిన అవసరం లేదని కొడుకుగా, ఆయన అభిమానిగా తన వ్యక్తిగత అభిప్రాయం అని పేర్కొన్నారు. కెసిఆర్ వస్తారా%ో%లేదా అన్నది ఆయనే నిర్ణయించుకుంటారని చెప్పారు. ప్రభుత్వం ప్రభుత్వ పాత్ర పోషిస్తే ప్రతిపక్షనేత ఆయన పాత్ర పోషిస్తారని అన్నారు. హార్స్ ట్రేడింగ్‌కు పోకూడదనే ఎంఎల్‌సి ఎన్నికల్లో రెండో అభ్యర్థిని నిలపలేదని తెలిపారు. దేశంలో తెలంగాణ మొదటిస్థానంలో ఉండాలని, ఆ తర్వాతి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉండాలని తాను కోరుకుంటానని కెటిఆర్ అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో ఉత్తర్‌ప్రదేశ్‌లో 142 ఎంపీ సీట్లు అవుతాయని, దక్షిణాది మొత్తం 135 మాత్రమే ఉంటాయని అది ఏ మేరకు సమంజసమని ప్రశ్నించారు. పునర్విభజనకు జనాభా మాత్రమే ఎందుకు గీటురాయి అని, జిడిపి ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేయాలని డిమాండ్ చేశారు.

సిఎం రేవంత్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేయాలి

బిసిలను రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌లా తాము మోసం చేయబోమన్న కెటిఆర్ స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే బిసి రిజర్వేషన్ల విషయంలో పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ వద్ద కెసిఆర్ ఆమరణ దీక్ష చేయాలని రేవంత్‌రెడ్డి పలు సందర్భాలలో అన్నారని, తెలంగాణ కోసం కెసిఆర్ ఆమరణ దీక్ష చేసినట్లుగా రేవంత్‌రెడ్డి బిసి రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలని పేర్కొన్నారు.

రాష్ట్రంలో త్వరలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని,తమకు ఈ మేరకు సమాచారం ఉందని కెటిఆర్ వెల్లడించారు. అందులో భాగంగానే గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. బలమైన ప్రాంతీయ పార్టీల నేతలను తొక్కడమే జాతీయ పార్టీల ఎజెండాని అని తాము ముందు నుంచి చెప్తున్నామని కెటిఆర్ అన్నారు. అందుకే కెసిఆర్, మమతా బెనర్జీ స్టాలిన్ వంటి నాయకులను కేంద్రం ఇబ్బందులు పెడుతుందని తెలిపారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి తన ద సిగ్గులేని తనని బయటపెట్టుకున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారం అప్పుడు అడ్డగోలుగా తమకు అన్నీ తెలుసు, తమకు అనుభవం ఉందని చెప్పి, ఇప్పుడు అప్పుల పేరు చెప్పి హామీల అమలు నుంచి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలకు అవసరమైన నిధులు ఎట్లా తేవాలో తెలుసు అని చెప్పిన వాళ్లే ఇప్పుడు తమ చేతకానితనాన్ని బయట పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి వరంగల్ ఎయిర్‌పోర్టు క్రెడిట్ తీసుకోవాలని చూస్తున్నా వాస్తవాలు ప్రజలకు తెలుసు అని పేర్కొన్నారు. దానికోసం కృషి చేసిన వాళ్లనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. తమ హయాంలో వరంగల్ ఎయిర్‌పోర్టుతో పాటు మరో ఆరు ఎయిర్‌పోర్టుకు ప్రతిపాదనలు కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రికి చేతనైతే వేగంగా ఎయిర్‌పోర్టును పూర్తి చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.

ఎండలు కొట్టడం వల్ల పంటలు ఎండిపోతే నన్ను తిడుతున్నారంటూ రేవంత్ రెడ్డి మంత్రి లేకుండా మాట్లాడుతున్నారని కెటిఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పుట్టక ముందు నుంచి కూడా ఎండలు ఉన్నాయని, కానీ రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేకనే పంటలు ఎండుతున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం పైన పగ పట్టి ఎండబెట్టడం వల్లనే పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేసి ఉండి ఉంటే గోదావరి పరివాహక ప్రాంతం పచ్చగా ఉండేదని అన్నారు. స్వయంగా సాగునీటి శాఖ మంత్రి నియోజకవర్గంలోనే పంటలు ఎండిపోతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విలువ కరువు వచ్చిన రోజే తెలుస్తుందని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని వ్యాఖ్యానించారు. అందుకే ఇప్పుడు కాళేశ్వరం నీళ్లు లేక ఎండిపోతున్న పంటలు చూసినప్పుడు ఆవేదన కలుగుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం గురించి చంద్రబాబు నాయుడు కూడా మాట్లాడినా రేవంత్ రెడ్డికి మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు సైతం ఎండిపోయి తీవ్రమైన తాగునీటి సాగునీటి కొరత ఏర్పడిందని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అసమర్థుడి జీవయాత్ర మాదిరిగా రేవంత్‌రెడ్డి పాలన

రాష్ట్రంలో 15 నెలల రేవంత్ రెడ్డి పాలన అసమర్థుడు జీవయాత్ర మాదిరి నడుస్తున్నదని కెటిఆర్ విమర్శించారు. 15 నెలల్లో అన్ని రంగాల్లో విపులమైన రేవంత్ రెడ్డి పరిపాలన నడపలేక చతికిలపడ్డారని ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేక రేవంత్ రెడ్డి అటెన్షన్ డైవర్షన్‌కి పాల్పడుతున్నారని ఆరోపొంచారు. 30 శాతానికి పైగా కమిషన్‌లతో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని, కాంట్రాక్టర్లు, బిల్డర్లు ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని చెబుతున్నారని అన్నారు. సచివాలయం దాకా వచ్చి కాంట్రాక్టర్లు ధర్నా చేసే పరిస్థితి గతంలో ఇప్పుడైనా ఉన్నదా..? అని కెటిఆర్ ప్రశ్నించారు.

## మహిళా సంఘాలకు వేల కోట్ల వడ్డీ సొమ్ము

## ఎగవేసింది మీరే:మంత్రి సీతక్క

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయల వడ్డీలు చెల్లించకుండా మోసం చేసిన చరిత్ర మీదన్న సంగతి అప్పటి ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన హరీశ్‌రావు గుర్తుంచుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. గత ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు రూ.3,485 కోట్లు వడ్డీలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.409 కోట్లు మాత్రమే చెల్లించి మిగిలింది ఇవ్వకుండా నయవంచనకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మహిళా సంఘాల బ్యాంకు రుణాలకు ప్రజా ప్రభుత్వం వడ్డీలు చెల్లించడం లేదన్న మాజీ మంత్రి హరీష్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో సోమవారం మంత్రి మాట్లాడుతూ హరీశ్‌రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. హరీష్‌రావు ఆర్థిక మంత్రిగా చివరి మూడేళ్లలో మహిళా సంఘాల వడ్డీల కోసం నయా పైసా చెల్లించకుండా మహిళలకు మూడేళ్లు గుండు సున్నా పెట్టి పోయారని ఆరోపించారు.పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సభ విజయవంతం కావడంతో కడుపు మంటతో కళ్ళల్లో నిప్పులు పోసుకొని హరీష్ రావు అబద్ధాలు వల్లే వేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, మహిళలు అప్పుల పాలవుతూ ఆగం అవుతున్నారని హరీష్ రావు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు మీరేం చేయలేదన్న విషయం మహిళలందరికీ తెలుసునని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో మీ ఆడబిడ్డ కవిత ఒక్కరే ఎదిగారు తప్ప రాష్ట్రంలో మహిళలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలైనా, బీసీ ఉద్యమమైనా, మహిళా ఉద్యమమైనా కవితే హైజాక్ చేస్తారని అన్నారు. కవిత తప్ప ఏ ఆడబిడ్డ ముందుకు రావద్దు అన్నది బిఆర్ఎస్ లక్ష్యమని మంత్రి సీతక్క వివరించారు. అందుకే లక్ష మంది తరలివచ్చి మహిళా సభను సక్సెస్ చేస్తే మీరు ఓర్వ లేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆడబిడ్డలు రూపాయి రూపాయి పోగేసుకున్న అభయహస్తం డబ్బులను దిగమింగిన చరిత్ర మీదైతే, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహిళలకు పూర్తి స్థాయిలో వడ్డీలు చెల్లించామని తెలిపారు. ఈ ఏడాదికి సంబంధించి వడ్డీలు మహిళలకు చెల్లించే ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ప్రమాదవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే ప్రమాద బీమా ఇవ్వాలన్న ఆలోచన మీరు చేయలేదని తెలిపారు. కానీ తాము మహిళా సంఘాలకు భారం కాకుండా సభ్యురాలి కుటుంబం ఇబ్బందులు పడకుండా పది లక్షల రూపాయల ప్రమాద బీమా చెల్లిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే 400 మంది మహిళలకు రూ.40 కోట్లకు పైగా చెల్లిస్తున్నామని తెలిపారు. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా హరీష్ రావు వ్యవరిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ వేదికగా మీ బండారాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఎవరు మహిళా సంక్షేమం కోసం కోసం ఎంత చేశారో తేలుస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలు పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారని చెబుతూ ఒక లక్ష్యం నిర్దేశించుకుని మహిళలను కోటీశ్వరులు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మహిళల గురించి హరీశ్‌రావు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు.హరీశ్‌రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. హరీష్‌రావు ఆర్థిక మంత్రిగా చివరి మూడేళ్లలో మహిళా సంఘాల వడ్డీల కోసం నయా పైసా చెల్లించకుండా మహిళలకు మూడేళ్లు గుండు సున్నా పెట్టి పోయారని ఆరోపించారు. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సభ విజయవంతం కావడంతో కడుపు మంటతో కళ్ళల్లో నిప్పులు పోసుకొని హరీష్ రావు అబద్ధాలు వల్లే వేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, మహిళలు అప్పుల పాలవుతూ ఆగం అవుతున్నారని హరీష్ రావు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు మీరేం చేయలేదన్న విషయం మహిళలందరికీ తెలుసునని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో మీ ఆడబిడ్డ కవిత ఒక్కరే ఎదిగారు తప్ప రాష్ట్రంలో మహిళలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలైనా, బీసీ ఉద్యమమైనా, మహిళా ఉద్యమమైనా కవితే హైజాక్ చేస్తారని అన్నారు. కవిత తప్ప ఏ ఆడబిడ్డ ముందుకు రావద్దు అన్నది బిఆర్ఎస్ లక్ష్యమని మంత్రి సీతక్క వివరించారు. అందుకే లక్ష మంది తరలివచ్చి మహిళా సభను సక్సెస్ చేస్తే మీరు ఓర్వ లేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆడబిడ్డలు రూపాయి రూపాయి పోగేసుకున్న అభయహస్తం డబ్బులను దిగమింగిన చరిత్ర మీదైతే, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహిళలకు పూర్తి స్థాయిలో వడ్డీలు చెల్లించామని తెలిపారు. ఈ ఏడాదికి సంబంధించి వడ్డీలు మహిళలకు చెల్లించే ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ప్రమాదవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే ప్రమాద బీమా ఇవ్వాలన్న ఆలోచన మీరు చేయలేదని తెలిపారు. కానీ తాము మహిళా సంఘాలకు భారం కాకుండా సభ్యురాలి కుటుంబం ఇబ్బందులు పడకుండా పది లక్షల రూపాయల ప్రమాద బీమా చెల్లిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే 400 మంది మహిళలకు రూ.40 కోట్లకు పైగా చెల్లిస్తున్నామని తెలిపారు. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా హరీష్ రావు వ్యవరిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ వేదికగా మీ బండారాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఎవరు మహిళా సంక్షేమం కోసం కోసం ఎంత చేశారో తేలుస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలు పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారని చెబుతూ ఒక లక్ష్యం నిర్దేశించుకుని మహిళలను కోటీశ్వరులు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మహిళల గురించి హరీశ్‌రావు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు.

## 15 నెలలు..రూ.1,50,000,00,00,000

## అప్పు:ఎంఎల్‌సి కవిత

డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ..తెలంగాణ గొప్పగా, ఉన్నతంగా ఉందంటూ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పదేళ్లలో కెసిఆర్ చాటిచెప్పి పెట్టుబడులను ఆహ్వానిస్తే%ో% ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగలేదని అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమని మండిపడ్డారు. సిఎం వ్యాఖ్యలతో దేశంలో ఉన్న అన్ని పత్రికలు కూడా తెలంగాణ ఆర్థిక సంక్షోభంలో ఉందని రాశాయని, ఇది బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు.హామీలను అమలు చేయకుండా తప్పించుకోవడానికి ముఖ్యమంత్రి దొంగ లెక్కలు చెబుతున్నారని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. తప్పుడు లెక్కలతో సొంత రాష్ట్రాన్ని అవమానిస్తున్న ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి సామాజిక స్పృహ, దృక్పథం లేదని, హామీలు అమలు చేయాలన్న నియ్యత్ లేదని అన్నారు. భవిష్యత్తు పట్ల దూరదృష్టి లేదని, పేదల కడుపునింపాలన్న ఆలోచన లేదని మండిపడ్డారు. 15 నెలల్లో పేదలకు ఒక్క మంచి పనీ చేయలేదని, కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం నిరంతరం కొనసాగుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత పెద్దవాళ్లపై ఉందని, పేద వాళ్లపై లేదని విమర్శించారు. 2023 నవంబరు నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షా 50 వేల కోట్లు అప్పు చేసిందని, అంటే సగటున నెలకు రూ 10 వేల కోట్లు అప్పు తెస్తున్నారని, ఈ డబ్బులన్నీ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం లేదు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకం సంపూర్ణంగా అమలు కాలేదని, వరికి బోనస్ బోగస్ అయింది.. ఈ డబ్బులు ఎక్కడికి పోతున్నాయని నిలదీశారు. కెసిఆర్ లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చారని బద్నాం చేశారని, కానీ కెసిఆర్ చేసిన అప్పుకు ప్రతీ పైసాకు లెక్క చెబుతామని చెప్పారు. మరి లక్షా 50 వేల కోట్ల అప్పుకు లెక్క చెప్తారా..? అని నిలదీశారు. పదేళ్లలో కెసిఆర్ కేవలం 4 లక్షల 30 వేల కోట్లు అప్పు తెచ్చారని, కానీ అంతకు రెట్టింపు అభివృద్ధి చేశారని తెలిపారు. అప్పు 4 లక్షల కోట్లు అయితే.. సృష్టించిన సంపద 50 లక్షల కోట్లు అని ఎంఎల్‌సి వ్యాఖ్యానించారు.

## ఓటర్ల జాబితాలపై రాజ్యసభలో

## ఖర్గే చర్చకు బ్రేక్ .. విపక్షాల వాకౌట్

రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవదీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్ 267 కింద డజను నోటీసులు వచ్చాయని, ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. " ఓటర్ల జాబితాల నుంచి అకస్మాత్తుగా, అనవసరంగా ఓటర్లను తొలగించడం, డూప్లికేట్ ఓటరు కార్డులు, తదితర కీలకమైన అవకతవకలు మన ఎన్నికల వ్యవస్థ సమగ్రతను దెబ్బ తీస్తుంది. దీనిపై తక్షణం అప్రమత్తం కావడంతోపాటు పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉంది " అని ఖర్గే తన ఎక్స్ పోస్టులో డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలకు ఈ భారీ ఎత్తున అక్రమాలు ప్రమాదకరంగా ఉంటున్నాయని హెచ్చరించారు. అందువల్ల పార్లమెంట్‌లో సమూలంగా చర్చ జరిగేలా చొరవ తీసుకోవడం మోదీ ప్రభుత్వానికి తప్పనిసరి అని సూచించారు. ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పరిరక్షించడం పార్లమెంట్ కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులు ఉంటున్నాయని, ఇది ఓటరు గుర్తింపును, ఎన్నికల ప్రక్రియను తీవ్రంగా అణగదొక్కడమేనని విమర్శించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేర్చడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన యువ నాయకులు



**సత్యమేవజయతే నాగలిగిద్ద** నాగలిగిద్ద మండలం మోర్గి చౌరస్తా వద్ద మనూర్ సంగారెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి ప్రారంభించారు వారితోపాటు పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ పటేల్, దిగంబర్, సూర్య ప్రకాష్ రెడ్డి, ఓంకార్ రెడ్డి, రామ్ పటేల్, ప్రేమ్ పటేల్, మారుతి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## పలు గ్రామాలలో కల్యాణ లక్ష్మి. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను లబ్ధిదారులకు అందజేత



**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి** ఈరోజు చౌటుకూరు మండలం కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం చౌటుకూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జోగిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి చౌటుకూరు మండల అధ్యక్షులు నత్తి దశరథ గారు ఉపాధ్యక్షులు కదలి రామ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ మల్లారెడ్డి వెండి కోల్ పత్తి రాములు సార గోవర్ధన్ ఈశ్వర్ గౌడ్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కైసర్ బొమ్మ రెడ్డి గూడెం సర్పంచ్ రఘునాయక్ రామస్వామి మల్లికార్జున్ గౌడ్ కోర్పోల్ సుధానయ్య సంజయ్ చౌట్కూర్ మండల్ యూత్ ఉపాధ్యక్షులు తానంపల్లి సుధాకర్ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి గొల్ల మహేష్ మండల శివకుమార్ సుల్తాన్పురం మహేష్ వసంత గౌడ్ వినయ్ చెక్రియల్ రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది చౌటకూర్ మండల్ చక్రియాల గ్రామంలో దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కోనంపేట్ దుర్గా గౌడ్ చంచల్ పేట మల్లేశం మరియు తుంగమల్లమ్మ కు చెక్కులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్ సీనియర్ నాయకులు మన్నె నర్సింలు భానూరి లక్ష్మణ్ చింతకుంట పెంటయ్య మండల సీనియర్ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది

## "న్యాయవ్యవస్థ ఉన్నంతకాలం తప్పుడు ఆలోచనను మానుకోవాలి"

### బిబి సాహసం రాష్ట్ర అధ్యక్షుడు డా. ముప్పారం ప్రకాశం



నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో కుల ఉన్మాదం తో ప్రణయ్ ని హత్య చేసిన నిందితులకు న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పట్ల "సామాజిక హక్కుల సంఘం" (సాహసం) వర్షం వ్యక్తం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. ముప్పారం ప్రకాశం అన్నారు. అనాగరిక సమాజంలో నాగరికతను కాపాడుతూ అసాంఘిక కార్యక్రమాలను అదుపు చేయడం కోసం ఈ దేశ ప్రతిష్టను ఈ దేశ ప్రజలను కాపాడడం కోసం ఏర్పాటుచేసిన న్యాయవ్యవస్థ ఇలాంటి తీర్పులను వచ్చినప్పుడు ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా బతుకుతారని న్యాయవ్యవస్థ బ్రతికున్నంత కాలం అసాంఘిక కార్యక్రమాలు చేసే శక్తులకు ఇలాంటి తీర్పులు హెచ్చరికగా ఉంటాయని కులం పేరుతో మతం పేరుతో అల్లకల్లోలం జరుగుతుంటే న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోదని ఈ తీర్పు వల్ల మరోసారి రుజువైందని ప్రకాశం అన్నారు.

## ఎస్ఎంఏ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు.. చికిత్సకు రూ.32 కోట్ల ఖర్చు



**సత్యమేవజయతే తెలంగాణ** దాతల కోసం ఎదురు చూస్తున్న చిట్టితల్లులు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకుల బస్తీకి చెందిన దేవిని కృష్ణవేణి, కల్యాణ్ దాస్ దంపతులకు ఇద్దరు పిల్లలు, కుమార్తె సహస్ర (1) కు, కుమారుడు మహా వీర్ (4)కు వెన్నెముక కండరాల క్షీణత (స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ–ఎస్ఎంఏ) వ్యాధి సోకింది

అయితే చిన్నారుల చికిత్సకు రూ.32 కోట్లు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఏం చేయాలో తెలియని దీన స్థితిలో మునిగిపోయిన తల్లిదండ్రులు

ఈ వ్యాధి వెన్నుపూసలోని కండరాల బలహీనత, క్షీణతకు దారి తీస్తుంది. దీని ప్రభావంతో ఎక్కు వసేపు నిలుచోలేరు.. నడవలేరు. దీని నివారణకు ఒక్కొక్కరికి రూ.16 కోట్ల విలువైన ఇంజక్షన్ చేయాలని వైద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న తల్లితండ్రులకు పిల్లల తండ్రి కల్యాణ్ దాస్ హైదరాబాద్లోని ఓ ప్రైవేటు కంపెనీలో కంప్యూటర్ ఆపరేటరుగా పనిచేస్తుండగా నర్సింగ్ పూర్తిచేసిన కృష్ణవేణి బెల్లంపల్లిలోనే ఉంటూ పిల్లల సంరక్షణను చూసుకుంటున్నారు

కళ్యాణ్ దాసుకు ప్రతి నెల రూ.11 వేల వేతనం వస్తోందని, పిల్లల మందులకు రూ.10 లక్షల వరకు అప్పులు చేశామని పిల్లలు ప్రస్తుత పరిస్థితుల్లో ఉండాలన్నా ఒక్కొక్కరికి రూ.6.50 లక్షల విలువైన సిరప్ చొప్పున ఇద్దరికి రూ.13 లక్షల విలువైన సిరప్లు వాడాలని సూచించిన వైద్యులు ఎస్ఎంఏ నుంచి శాశ్వతంగా విముక్తి కల్పించడానికి అవసరమయ్యే ఇంజక్షన్ల కోసం దాత లెవరైనా ముందుకు వచ్చి.. తమ పిల్లలను కాపాడాలని కృష్ణవేణి, కల్యాణ్ దాస్ వేడుకుంటున్నారు.

సాయం చేయాలనుకునే దాతలు కృష్ణవేణి ఫోన్ నంబరు 8897494155 ద్వారా సంప్రదించవచ్చు

## సావిత్రి బాయి పూలే గారి జీవితం స్ఫూర్తిదాయకం, విద్యార్థులకు ఆదర్శం.

### -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే (1831–1897) ఒక భారతీయ సామాజిక సంస్కర్త, ఉపాధ్యాయురాలు మరియు మహిళా హక్కుల కార్యకర్త. ఆమె భారతదేశంలో మొట్టమొదటి మహిళా టీచర్ మరియు మహిళల విద్య మరియు సాధికారత కోసం పోరాడారు. ఆమె చేసిన ప్రధాన కృషి మహిళా విద్య సావిత్రిబాయిపూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. ఆమె బాల్య వివాహాలు, సతి సహితం సామాజిక అన్యాయాలను ఎదిరించింది. మహిళా హక్కులు సావిత్రి బాయి పూలే మహిళల హక్కులను కోరారు, వారిలో ఆస్తి హక్కులు మరియు విద్యా హక్కులు కొరకు పోరాడిని గొప్ప మహిళా సావిత్రి బాయి పూలే గారు అని వారు ఆమెని గుర్తుచేసుకున్నారు. మొదటి పాఠశాలను ప్రారంభించినప్పటి నుండి ఆమె పైన అనేకంగా అవహేళనలు ,అవమానాలు చేసినా కానీ ఎప్పుడూ కూడా వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతూ ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా నిలిచింది. దేశంలో మహిళలు అగ్రస్థానన ఉన్నారు అంటే కారణం సావిత్రిబాయి పూలే గారు చూపినటువంటి మార్గమే ప్రధాన కారణం. ఆమె సంచిలో రెండు జతల బట్టలు తీసుకు వెళ్ళేది విద్యార్థులకు పాఠాలు చెప్పటానికి వెళ్ళే సమయంలో ఆమె పైన అగ్ర కులాల వారు టమాటలతో ,కోడిగుడ్ల తోని దాడి చేసినా కానీ ఆమె ఏ మాత్రం కూడా భయపడకుండా ముందుకు సాగి నేటి ప్రపంచానికి ఆదర్శ మహిళగా నిలిచింది. సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు ముందుకు వెళ్తూ గొప్ప స్థాయికి చేరుకొని ,అందరు చదువుకొని ఉంటే ఆమెకి మనమందరం నిజమైన నివాళులు అర్పించినట్టే అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు..
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు జి, శేఖర్, శ్రీనివాస్, సనీత, శిరీష, సోనీ, అక్షిత, బేబీ, మమత ,అఖిల, తదితరులు పాల్గొన్నారు....

# తీవ్ర అవినీతికి పాల్పడుతున్న సింగూరు గ్రామ కార్యదర్శి ని వెంటనే విధుల నుండి తొలగించాలి







**నూతన ఇంటి నిర్మాణ అనుమతికి భారీగా డబ్బు వసూలు చేస్తున్న గ్రామ కార్యదర్శి**

**ఇంటి పన్ను. ఇతరత్రా**

**చిన్న చిన్న పనులకు సైతం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న గ్రామ కార్యదర్శి**

**గ్రామంలో పాలిశుద్ధ్య పనులు చేయించడంలో కార్యదర్శి విఫలం**

**ఇలాంటి కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలంటూ . పుల్కల్ ఎంపీడీవో మరియు ఎంపీ ఓ కు .వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**

**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**పుల్కల్ మండల పరిధిలోని సింగూరు గ్రామ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న రంగయ్య గత కొన్ని నెలల నుండి గ్రామ ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాడు కాయ కష్టం చేసు కో ని తమ కుటుంబాలను పోషించుకుంటున్నా గ్రామ ప్రజల వద్ద నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి వేస్తున్నాడు గ్రామంలోని కొందరు నూతన ఇంటి నిర్మాణా పనులకు అనుమతి ఇవ్వాలంటూ కార్యదర్శి వద్దకు వెళితే అట్టి గ్రామ కార్యదర్శి అయినా రంగయ్య. 96 గజాల ఇంటి నిర్మాణానికి రూ.30 వేల నుండి45 వేల రూపాయలు అవుతాయి అంటూ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడమే కాకుండా. ఇంటి పన్ను ఇతర చిన్న చిన్న పనులకు కూడా వేల రూపాయలు అవుతాయంటూ గ్రామ ప్రజల వద్ద నుండి మరీ దబాయించి డబ్బులు వసూలు చేయడం ఏంటని ఎవరైనా ప్రశ్నిస్తే. మీకు ఏమీ తెలియదు నేను గ్రామ కార్యదర్శిని నాకంటే ఎక్కువ మీకేం తెలుసు అంటూ దబాయిస్తున్నాడని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేయించకపోవడం వల్ల గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి వాటిపై దోమలు స్వైరావిహారం చేయడంతో గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు పలు రకాల రోగాలకు గురవుతున్నారని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి అవినీతికి పాల్పడుతున్న గ్రామ కార్యదర్శిని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వారిని విధుల నుండి తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు లేనియెడల గ్రామస్తులమంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు

# కల్మషం లేనిది అమ్మ ప్రేమ : మందకృష్ణ












**ప్రజా ఉద్యమ కారునికి జన్మనిచ్చిన లలితమ్మ : జాజుల శ్రీనివాస్ గౌడ్**

**వెలకట్టలేనిది అమ్మ ప్రేమ : కొలాన్ హనుమంత రెడ్డి**

**గొప్ప ఉద్యమకారునికి ఊపిరి లూధినది లలితమ్మ : మాజీ మేయర్ బొంతు రామ్మోహన్**

**పాల్గొన్న జర్నలిస్టు నేతలు మారుతి సాగర్,విద్యా వెంకట్, ఇస్మాయిల్..**

**కుత్బుల్లాపూర్, మార్చ్ 10, సత్యమేవ జయతే ప్రతినిధి :–** ప్రజావాగ్గేయకారుడు ఉద్యమ నేత దరువు అంజన్న మాతృమూర్తి కీర్తిశేషులు లలితమ్మ దశదిన కార్యక్రమం గాజులరామారం డివిజన్ ద్వారక నగర్ లో జరిగింది, ఈ సందర్భంగా పలువురు నేతలు కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సభలో పాల్గొని లలితమ్మ చేసిన సేవలను కొనియాడారు అమ్మ గొప్పదనాన్ని వర్ణించారు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కల్మషం లేనిది అమ్మ ప్రేమని నిజాయితీకి మారుపేరు తల్లేనని, తన నిజ జీవితంలో తన తల్లితో జరిగిన కొన్ని సన్నివేశాలని సభకు తెలియజేశారు, దరువు అంజన్న వాస్తవానికి బీసీ సమాజానికి సంబంధించిన కమ్మరి కులంలో పుట్టిన బిడ్డని దరువు అనే ఉద్యమ సంస్థనే తన ఇంటిపేరుగా మార్చుకొని కుల నిర్మూలనకు నాంది పలికారని దరువు అంజన్న గొప్పతనాన్ని కొనియాడారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప వాగ్గేయకారుడు,ప్రజా ఉద్యమకారుడు అంజన్నను మన సమాజానికి అందించిన ఖ్యాతి కీర్తిశేషులు లలితమ్మకి దక్కుతుందని ఆయన కొనియాడారు, అమ్మ ఆరుగురు బిడ్డలకు ఒక కొడుకుకు జన్మనిచ్చి ఎంతో కష్టపడి యోగ్యులను చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దరువు అంజన్న నా సహ ఉద్యమకారుడని తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో త్యాగాలను చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఓయూ జాక్ చైర్మన్గా తెలంగాణ తీసుక రావడంలో క్రియాశీలక పాత్ర అంజన్నది అని,ఇంత గొప్ప ఉద్యమకారునికి జన్మనిచ్చిన లలితమ్మ కు ఆయన అశ్రునివాళి అర్పించారు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ వెలకట్టలేనిది అమ్మ ప్రేమని అమ్మ ఎంత కష్టపడైనా బిడ్డల యోగక్షేమాలను చూస్తుందని వారు బాధపడితే తట్టుకోలేదని అమ్మ గొప్పతనాన్ని తెలియజేశారు, కీర్తిశేషులు కమ్మరి లలితమ్మకు పాటల నివాళి సాంస్కృతిక స్మృతి సమ్మేళనం పేరున సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన పేరొందిన గొప్ప గొప్ప కళాకారులు తమ పాటలచే అమ్మ గొప్పతనాన్ని వివరించి చెబుతూ అందరిని శోకతప్త సముద్రంలో ముంచారు, ఈ స్మృతి సమ్మేళనంలో కళాకారులు గంగపుత్ర నర్సింగ్, కోదారి శ్రీనివాస్,జడల రమేష్, గజ్వేల్ వేణు,నల్గొండ నరసన్న, అల రవి, మానుకోట ప్రసాద్, మోహన్ బైరాగి, నేర్నాల కిషోర్, చక్రాల రఘు, ఆజాద్,షేక్ బాబా, అనువోజు వెంకటేశం, నకరికంటి కిరణ్, పాలమూరు గోపాల్, శైలజ,అంజలి, పేరాల యాదగిరి, జనగామ ప్రతాప్,మాపల్లె శంకర్, వెంకటాచారి,యాకన్న, రమేష్, రాజు, హనుమంతు, బాలు, ప్రవీణ్, డోలక్ చిన్న శివ, ఫ్యాడ్ సంపత్, కీబోర్డ్ నారాయణ, బుల్లెట్ వెంకన్న, కొండ్ర కుమార్, గజ్జల శ్రీనివాస్,సాయిద్, అనిల్ తదితర పాల్గొన్నారు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్, శ్రావణ్, టి యు డబ్ల్యు జే రాష్ట్ర నాయకులు మారుతి సాగర్, సూర్య దినపత్రిక బ్యూరో ఇంచార్జ్ విద్యా వెంకట్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుమర్తి రాజు,బొట్టు సంజీవరెడ్డి, నర్సింగారావు, రూబెన్, తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ విఠల్, టెమ్జు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్ భాయ్, సాయి అలేఖ్య సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ, వేల్పూరి కామేశ్వరరావు,సత్యం రెడ్డి మల్లారెడ్డి కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీ యండమూరి ఎంక్లేవ్ జాస్మిన్ గార్డెన్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ అన్న,వేణు,సామాజిక బీసీ ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్, నరహరి, జంగిరి ఇందిరా సుధాకర్, తిరుపతన్న, టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా నాయకులు సుగ్రీవు, భూమి శ్రీనివాస్, వి6 లక్ష్మణ్, దిశా భూమన్న, సూర్య నాగరాజ్, ప్రభాకర్, దామోదర్ రెడ్డి, టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు బాలరాజ్, సాయిరాజ్,కుమార్, కూరాకుల నరసింహ, నర్సింగ్ యాదవ్, గుట్ట నర్సింగ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి

## దేవాలయ కమిటీ ధర్మకర్తలు చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి ప్రమాణస్వీకారోత్సవం...

**ముఖ్య అతిథులు ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నీలం మధు, కాటా సుధా శ్రీనివాస్ గౌడ్...**

**సత్యమేవ జయతే - గుమ్మడిదల** రాష్ట్రంలోనే శైవ క్షేత్రంలో పేరుగాంచినటువంటి మండలంలోని బొంతపల్లి వీరన్నగూడెం వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి సోమవారం ఆలయ కార్యనిర్వాహన అధికారి పి శశిధర్ గుప్త ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్, కాట సుధారాణి, నీలం మధు,లు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో శైవ క్షేత్రల్లలో ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధికి పునాదులు వేయాలని చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి హాయంలో చేసిన అభివృద్ధి జీవితకాలం గుర్తుండేవిధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు గతంలో పనిచేసినటువంటి మాజీ చైర్మన్లు చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు ధర్మకర్తలుగా ఉప్పునూతల యాదగిరి గౌడ్ వావిలాల, మద్దెటి వీరస్వామి, గుమ్మడిదల పోతరాజు ఆశ సుధాకర్ కానుకుంట, మండలి శ్రీనివాస్ గౌడ్ దోమడుగు, ఠాకూర్ బజరంగ్ సింగ్ మాదారం, పొన్నబోయిన రాజు వీరన్న గూడెం, పూజారి కృష్ణ ఊట్ల, కోటేశ్వర్ గౌడ్ జిన్నారం, భాజ భాస్కర్ గౌడ్ గుమ్మ డిదల, అశోక్ గౌడ్ బొంతపల్లి, మదుపతి శివ నాగులు ఆలయ పూజారి కట్టెనుక గూడెం, ప్రమాణ స్వీకారం చేశారు కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్లు సురభి నాగేందర్ గౌడ్, సద్ది విజయ భాస్కర్ రెడ్డి, భద్రప్ప, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాయకులు మద్ది వీరారెడ్డి, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం తాజా మాజీ ఎంపీపీ డి రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, ఎం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అదేశం...





సత్యమేవ జయతే. వికారాబాద్ జిల్లా... సోమవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్ లో విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి స్వానిధి పథకం అమలు, పురోగతిపై వివిధ శాఖల అధికారులు, పథకం అమలు కమిటీ సభ్యులతో అదనపు కలెక్టర్ సుధీర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... విశ్వకర్మ వృత్తులపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి తదితర 18 రకాల చేతివృత్తుల వారు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సి.ఎస్.సి కేంద్రాల ద్వారా విశ్వకర్మ చేతి వృత్తుల వారు దరఖాస్తులు చేసుకునే విధంగా అదేవిధంగా అధికంగా పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. రుణాల కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు వివిధ వృత్తుల్లో శిక్షణ పొందేందుకు ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిబిసిడిఓ కే ఉపేందర్, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు చెప్పట్టాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు.

**మాదిగ నిరుద్యోగులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటం....**

**నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాటిచ్చి తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

**గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర పరీక్ష ఫలితాలను నిలిపివేయాలీ**

**ఎమ్మార్పీఎస్ - ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ - కొడిగంటి మల్లికార్జున్ మాదిగ.**





**.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారి ఉద్యమ కార్యాచరణలో భాగంగా.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తు, మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరుగు ఈ నిరసన దీక్షను నేడు వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టగా ఈ దీక్షను వికారాబాద్ దళిత సంఘం నాయకులు జగదీష్ ప్రారంభించారు ఈ దీక్షలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ,జిల్లా ఉప అధ్యక్షుడు జగన్ మాదిగ, మీనియర్ నాయకులు బంటారం మండల ఇన్చార్జి భారత్ మాదిగ, శ్రీశైలం మాదిగ బంటూరు మండలం అధ్యక్షులు, కొమ్ము శ్రీనివాస్ మాదిగ కులకచ్చర్ల మండల అధ్యక్షులు, రాజు మాదిగ దారూర్ మండలం ఇన్చార్జి తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వికారాబాద్ మండల ఇంచార్జి మధు మాదిగ, మాదిగ,అనిల్ మాదిగ, తదితరులు పాల్గొనారు...

## ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన తర్వాత నేను షాక్‌కు గురయ్యా.. మైండ్ బ్లాంక్ జగారెడ్డి సంగారెడ్డి



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..ఏం మాట్లాడాలో చెప్పలేని షాక్‌లో ఉన్నానేనెందుకు షాక్ అయ్యానో భవిష్యత్తులో తెలుస్తుందిసమయం వచ్చినప్పుడు మాట్లాడుతా అన్నారు.రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ అడిగాను.నేను ఢిల్లీ వెళ్లే సమయానికి రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో లేరు – మీడియాతో చిట్ చాట్‌లో జగ్గారెడ్డి అయన మాట్లాడారు

## అంత్యక్రియలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్** మనూర్ మండలం ఎల్గోయ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిమన్ తండ్రి అలిగే యేసయ్య ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని అంత్యక్రియలకు హాజరైనా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ శివాజి పటేల్. బలరాం పటేల్. లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## తాజా మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మున్సిపాలిటీ 14వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ నూర్జహాన్ బేగం(ముజమ్మిల్ తల్లి) కి యశోద హైటెక్ సిటి ఆసుపత్రి లో శాస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీటీసీ ముజామిల్, ప్రసాద్, షరీఫ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేనారాయణఖేడ్**తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ నేడు పూర్తి కానుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం నామినేషన్లు దాఖలు చేయగా ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఇందులో మెదక్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ నుండీ విజయశాంతి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసారు. ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,మేడిపల్లి సత్యం, శ్రీహరి,నరేందర్ రెడ్డి అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది

**ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు ఓ ఆర్ స్ పాకెట్స్ ఇవ్వాలి**

**వికారాబాద్ జిల్లా టెంటూ, మంచినీళ్ళ సౌకర్యం కల్పించాలి.**

**ఉపాధి హామీ సిబ్బందికి పెండింగ్ డబ్బులు ఇవ్వాలి. అందరికీ పనులు కల్పించాలి.....**



**సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా** సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సిపిఎం బృందం మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ జిల్లా లో ఉపాధి హామీ పథకం లో పనులు చేస్తున్న సిబ్బందికి పెండింగ్ డబ్బులు వెంటనే ఇవ్వాలి. ఎండలు ఏకువవుతునందున కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్స్,టెంట్, మంచినీల్లు,మెడికల్ కిట్స్ సౌకర్యం ప్రభుత్వం వెంటనే కల్పించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రెట్లు రోజుకు 600లు ఇవ్వాలి. ఏడాదికి 200పని దినాలు కల్పించాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తున్నాము. ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న అందరికీ పనిముట్లు ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. ఇండ్లు నిర్మాణానికి 10లక్షల చొప్పున ప్రభుత్వం సహాయం చేయాలి. మహిళా కార్మికులకు, వికలాంగులకు ప్రతేక సౌకర్యాలు కల్పించాలినీ కోరుతున్నాము అనేక సమస్యలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ కు మెమొరాండం ఇవ్వడం జరిగింది.సమస్యలు పరిష్కారం చెయ్యనిచో పోరాటాలు చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాస్, అనుమయ్య తదితరులు పాల్గొన్నారు..

## శాసనసభ లో ఛాంబర్ లో ప్రసాద్ కుమార్ కలిసిన ఏమ్మెల్సీ అభ్యర్థులు......



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఏ మ్మెల్సీ అభ్యర్థులుగా ఈరోజు నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి,అద్దంకి దయాకర్,శంకర్ నాయక్ గార్లు.వీరితో పాటు శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు పాల్గొనడం జరిగింది...

## ధారూర్ మండలము లోని నర్సాపూర్ గ్రామంలో బీరప్ప ల జాతర...



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్... దారుర్ మండలం నర్సాపూర్ లో జాతర మహోత్సాహమునకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు మాజీ పి ఏ సి స్ చైర్మన్ జైదుపల్లి హన్మంత్ రెడ్డి మరియు మాజీ పట్లోళ్ల రాములు జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరైన నాయకులను సాధారంగా సన్మానించిన స్థానిక నాయకులు కార్యక్రమం లో మాజీ ఎం పి టీ సి పట్లోళ్ల బసప్ప మరియు గ్రామం కమిటీ అధ్యక్షులు మల్లేశం ఊరేళ్ళ వీరేశం , మధుసూదన్ రావు,కావలి కాశీరామ్ , రాజు, యాదయ్య, సిద్దుల పాండు,బీర్ల పాండు, అనంతయ్య,నాగేష్ మరియు పలువురు నాయకులు గ్రామ ప్రజలు కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ర్యాలంపాడు రైతుల గోడు ఆఫీసుల చుట్టూ రైతుల కన్నీటి పర్వం



సత్యమేవ జయతి//జోగులాంబ గద్వాల ర్యాలంపాడు రిజర్వాయర్ 14 ప్యాకేజీ కెనాల్ వాటర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని కొండాపురం గ్రామ రైతులు ఎస్సీ రైముద్దీన్ మరియు డీఎస్సీ శ్రీనివాస్ రెడ్డి కోరారు కొండాపురం గ్రామ రైతుల డిమాండ్లకు కొంతవరకు అంగీకరించి ప్రస్తుతం ఉన్నటువంటి వాటర్ ను పలు దపాలుగా వారబంది పద్ధతి ద్వారా చివరి ఆయకట్టుకు వరకు చేరే విధంగా చూడాలని ఎస్సీ రైముద్దీన్ 104 ప్యాకేజ్ డి ఈ రామ్ కిషోర్ కి రైతుల సమక్షంలో చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు రైతుల మధ్య గొడవ జరగకుండా అవసరమైతే పోలీస్ డిపార్ట్మెంట్ సహకారం తీసుకొని చివరి ఆయకట్టుకు అందియాలని సూచించారువారబందీ పద్ధతిలో చివరి ఆయకట్టుకు అందుతాయో లేదో వేచి చూడాలని లేనియెడల ఎలా అందియొచ్చో తగు చర్యలు తప్పకుండా తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ రైతులు ఎల్లార్ పద్మా రెడ్డి, గాజుల కృష్ణ రెడ్డి, సుభాష్ రంగారెడ్డి, కనిగిరి ఈరన్న, మంగలి గోపి, సత్యపాల్ రెడ్డి, బొడ్డనాల కృష్ణరెడ్డి, తిమ్మారెడ్డి కనిగిరి కనాగిరెడ్డి ఇతర గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది

ర్యాలంపాడు రైతుల గోడు ఆఫీసుల చుట్టూ రైతుల కన్నీటి పర్వం



సత్యమేవ జయతి//జోగులాంబ గద్వాల ర్యాలంపాడు రిజర్వాయర్ 14 ప్యాకేజీ కెనాల్ వాటర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని కొండాపురం గ్రామ రైతులు ఎస్సీ రైముద్దీన్ మరియు డీఎస్సీ శ్రీనివాస్ రెడ్డి కోరారు కొండాపురం గ్రామ రైతుల డిమాండ్లకు కొంతవరకు అంగీకరించి ప్రస్తుతం ఉన్నటువంటి వాటర్ ను పలు దపాలుగా వారబంది పద్ధతి ద్వారా చివరి ఆయకట్టుకు వరకు చేరే విధంగా చూడాలని ఎస్సీ రైముద్దీన్ 104 ప్యాకేజ్ డి ఈ రామ్ కిషోర్ కి రైతుల సమక్షంలో చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు రైతుల మధ్య గొడవ జరగకుండా అవసరమైతే పోలీస్ డిపార్ట్మెంట్ సహకారం తీసుకొని చివరి ఆయకట్టుకు అందియాలని సూచించారువారబందీ పద్ధతిలో చివరి ఆయకట్టుకు అందుతాయో లేదో వేచి చూడాలని లేనియెడల ఎలా అందియొచ్చో తగు చర్యలు తప్పకుండా తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ రైతులు ఎల్లార్ పద్మా రెడ్డి, గాజుల కృష్ణ రెడ్డి, సుభాష్ రంగారెడ్డి, కనిగిరి ఈరన్న, మంగలి గోపి, సత్యపాల్ రెడ్డి, బొడ్డనాల కృష్ణరెడ్డి, తిమ్మారెడ్డి కనిగిరి కనాగిరెడ్డి ఇతర గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది

## వికారాబాద్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతి.....

### .బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్....



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్... విద్యకు నోచుకోక వివక్షకు గురవుతున్న సమాజంలో దేశంలో మహిళా పాఠశాలను నెలకొల్పి మహిళలకు విద్యను అందజేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ మెంబర్ అన్నారు. వికారాబాద్ జిల్లా డెవలప్ మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా జరిపారు ఈ కార్యక్రమ%శీ%లో దేవదాస్. తదితరులు పాల్గొన్నారు

# నువ్వు చస్తేచావు మాకేంటి

### భూ పత్రాలు ముఖంపై

### విసిరేసిన రెవెన్యూ అధికారి

### మనస్థాపానికి గురై కలెక్టరేట్

### బిల్డింగ్ పైకెక్కి ఆత్మహత్య యత్నం

### సమస్య పరిష్కరిస్తానని అడిషనల్ కలెక్టర్ హామీ

### కలెక్టరేట్ బిల్డింగ్ దిగిన బాధితుడు




సత్యమేవ జయతే:మెదక్ ధరణీ లో తలెత్తిన భూ సమస్య పరిష్కారం కోసం వెళ్లిన యువకుడిపై భూ పత్రాలు విసిరి చస్తే చావు మాకేంటి అంటూ ఓ అధికారి నిర్లక్ష్యపు మాటలకు నిరసనగా మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎక్కి యువకుడు ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించిన ఘటన సోమవారం మెదక్ కలెక్టరేట్ లో జరిగింది. బాధితుడి కథనం మేరకు మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం శమ్నాపూర్ కు చెందిన పట్నం సురేందర్ తండ్రి పేరిట 18 గంటల భూమి ఉంది. ధరణి పోర్టల్ లో సురేందర్ ఆధార్ తండ్రి రమేష్ పేరిట లింక్ అయింది. దీంతో సురేందర్ భూమి మార్పిడి చేసిన అది తండ్రి రమేష్ పేరిట ఉంటుంది. ఇటీవల సురేందర్ కొనుగోలు చేసిన భూమి కూడా తండ్రి ధరణీ లో చూపిస్తుంది. దీని వల్ల రైతుబంధు, పీఎం కిసాన్ యోజన తో పాటు వన్ బీ లో కూడా చూపడం లేదు. దీంతో హవేలీ ఘనపూర్ తహశీల్దార్ కార్యాలయం తో పాటు జిల్లా కలెక్టరేట్ లో ఫిర్యాదు చేస్తూ వస్తున్నాడు. రెవెన్యూ అధికారులు నాన్చుడు ధోరణి తప్పా భూ సమస్య ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు. సురేందర్ అధికారుల చుట్టూ తిరిగినా స్పందన మాత్రం రావడం లేదు. అధికారులు మరుతున్నారే తప్పా ఏళ్లుగా సమస్య అలాగే ఉంటుంది. కొత్తగా వచ్చిన అధికారులు మాత్రం ఇన్నాళ్లు గాడిదలు కాశావా అనే మాటలు అవమానకరంగా భావించాడు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి వద్దకు వెళితే పేపర్ లు ముఖం పై కొట్టి చస్తే చావు అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో అవమానంగా భావించిన యువకుడు మెదక్ కలెక్టరేట్ ఎక్కి ఆత్మహత్య యత్నానికి సిద్ధమయ్యాడు. తమ భూ సమస్య పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం తో పాటు వారి తీరు తో తాను కలెక్టరేట్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. అక్కడే ఉన్న పలువురు బాధితుడికి నచ్చజెప్పి అదనపు కలెక్టర్ నగేష్ కు వద్దకు తీసుకు వెళ్ళారు. తాను సిసి ఎల్ కు వెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. డి ఆర్ వో ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేరు.

## అంతర్జాతీయ జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులు

### అభినందించిన బల్దియా కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే



వరంగల్ , మార్చ్ 10 ( సత్యమేవ జయతే) అంతర్జాతీయ స్థాయి జూడో పోటీలకు అర్హత సాధించిన అంధ విద్యార్థులను బల్దియా కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అభినందించారు ఈ సందర్భం గా వరంగల్ లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాల కు చెందిన యాజమాన్యం విద్యార్థులు సోమవారం ప్రధాన కార్యాలయం లో బల్దియా కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే ను కలిశారు ఈ సందర్భం గా పాఠశాల బాధ్యులు మాట్లాడుతూ ఫిబ్రవరి 24-28 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో లో జరిగిన 13 వ నేషనల్ పారా జూడో పోటీలకు అంధుల పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు జూడో పోటీలకు ఎంపికై అట్టి క్రీడల్లో పాల్గొని 5 గురు విజేతలుగా నిలిచి బంగారు వెండి కంచు పథకాలను సాధించడం జరిగిందని జి వినోద్ కుమార్ పి నాగరాజు అనే విద్యార్థులు మే 8 -16 వరకు కజకిస్థాన్ దేశం లోని ఆస్తానా లో జరిగనున్న ప్రపంచ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు ఈ సందర్భం గా కమిషనర్ విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ సాధించాలనే తపన ఉంటే వైకల్యం అవరోధం కాదని అంధ విద్యార్థుల సంకల్పం గొప్పగా ఉందని అంతర్జాతీయ స్థాయి లో రాణించి నగరానికి వన్నె తీసుకువచ్చారని మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని కమిషనర్ ఆకాంక్షించారు అనంతరం క్రీడల్లో సాధించిన ట్రోఫీ మెడల్స్ ను కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నారు ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా పాఠశాల కరస్పాండెంట్ నలివేల కల్యాణి మేనేజ్మెంట్ సభ్యులు మణిశంకర్ అంధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పంటలకు ప్రాణం పోస్తే.. కాంగ్రెస్ ఎండబెడుతున్నది : జాన్ వెస్లీ




సత్యమేవ జయతే - జనగామ

జనగామ : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్షంతో వరి పంటలు ఎండుతున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం జనగామ జిల్లాలోని చిన్న రాంచర్ల, గానుగు పహాడ్, వడ్లకొండ గ్రామాల్లో సాగు నీరు అందక ఎండిపోయిన పంట పొలాలను జాన్ వెస్లీ స్వయంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోవిలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్ల దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలోని 8 రిజర్వాయర్లు ,769 చెరువులు, కుంటలకు అవసరమైన సాగునీటిని నింపలేకపోయారని విమర్శించాడు.

**పంటలకు ప్రాణం పోసిన బీఆర్ఎస్..**

ఈ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో రైతులకు అవసరమైన సాగునీటిని ప్రతి సంవత్సరం దేవాదుల ద్వారా రైతులకు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో లక్షా 60 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేసినట్లు తెలిపారు. ఒక్కో ఎకరానికి సుమారు రూ.30 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం సకాలంలో సాగు నీరు వదలక పోవడంతో జిల్లాలో 40 మంది 45 శాతం మేరకు వరి పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయి 8 మీటర్ల లోతులోకి వెళ్లిపోయినట్లు తెలిపారు.

**చిత్తశుద్ధి ఉంటే నీళ్లివ్వాలి..**

మరో వారం రోజుల్లోపు దేవాదుల ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులు, కుంటలకు ప్రభుత్వం సాగు నీరు విడుదల చేయకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వానికి నిజంగా రైతులపట్ల చిత్తశుద్ధి ఉంటే వారం రోజుల్లోపు ఎండుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎండిపోయిన పంట పొలాల రైతులకు ప్రతి ఎకరానికి ప్రభుత్వం తరపున రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేదంటే రైతుల పక్షాన సీపీఎం అధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎండుతున్న పంట పొలాలపై రైతులతో కలిసి ఈ నెల 13వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు రాపర్తి రాజు, ఇర్రి ఆహల్య, సాంబరాజు యాదగిరి, జోగు ప్రకాశ్, సుంచు విజేందర్, ఉపేందర్, దేవదానం, సౌందర్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని

## నిజామాబాద్‌లో రైతుల భారీ ధర్నా



సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారునిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెట్ యార్డులో వందల కుప్పల పసుపు ఉన్నప్పటికీ కేవలం ఒకటి, రెండు కుప్పలను పరిశీలిస్తున్నారని, పూర్తిస్థాయిలో పసుపు పరిశీలించకుండానే నాణ్యత లేదని వంకతో కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదని అన్నారు. ఏసీ రూములలో కూర్చునే అధికారులకు రైతుల బాధలు పట్టవా అని ప్రశ్నించారు.నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు రావడంతో ఆశపడి, మార్కెట్లో మంచి మద్దతు లభిస్తుందని ఇక్కడికి వస్తే ఇక్కడున్న వ్యాపారులు నాణ్యత సరిగా లేదన్న కారణంగా నిండా ముంచుతున్నారని ఆరోపించారు. పసుపునకు కనీస మద్దతు ధర రూ.15 వేలు వస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుందని అన్నారు. దాదాపు గంటకు పైగా రైతులు ధర్నా చేయడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ స్థంబించిపోయింది.కలెక్టర్ వస్తేనే ధర్నాను విరమిస్తామని స్పష్టం చేయడంతో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వచ్చి రైతులను సముదాయించారు. మార్కెట్లో వచ్చిన పసుపును పరిశీలించేందుకు మార్కెట్ యార్డుకు రావాలని కోరగా రైతులు ధర్నాను విరమించారు. మార్కెట్ యార్డులో పసుపును పరిశీలించిన అదనపు కలెక్టర్ రైతులకు సరైన ధర వచ్చే విధంగా మాట్లాడుతామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

సత్యమేవ జయతే



# తరాలు మారినా -తలరాతలు మారలే



**సత్యమేవ జయతే - తెలంగాణ** వేల సంవత్సరాలుగా
వెట్టిచాకిరి చేసిన మా తలరాతలు మారలే
పుట్ల కొద్ది పంటలకు పురుడు పోసిన
పూట గడవని దుర్భర బ్రతుకులు మావి
రైతు చట్టాల పేరుతో రంది చేశారు

రైలు పట్టాలపై ఘోరు చేస్తూ రణం సృష్టించిన పట్టాలపై రాళ్లు కదిలాయే కానీ పాలకుల ముందున్న పేపర్లు మాత్రం కదలకపాయ పాలకుల గుండెలు కరగకపాయే

మా చెమట చుక్కల ధారలతో పైరుకు పట్టిన బూజు దులిపామే గాని పాలకుల గంజి బట్టకు వాళ్ళ పొట్టకు మాత్రం కనికరం రాకపోయే
వేల ఏండ్లుగా వెట్టిచాకిరి చేసిన
వేలకు ఎంగిలి పడేందుకు పట్టెడన్నం దొరక్క కాలయములైన కార్పొరేటర్ల వలలో చిక్కిన చేప పిల్లలమయ్యాం

మూగ జీవులతొ చెలిమి చేసిసెలకల్లో సేద్యం చేసి ఒళ్లంతా బురదతో మురికి వాసనతో బతుకిడిస్తున్న దుర్భర బ్రతుకులు మావి
ఓట్ల పండగలొస్తే మాపై ఒట్టి ప్రేమను వలకబోస్తూ
మాయల ఫకీరు వేషాల మాటలెన్నొ చెప్పిమమ్ములను ముంచిన యోగి పుంగవులుమీరు.రుణమాఫీ అనే రామబాణాన్ని మాపై విసిరి రాజ్యమేలే రాబందులు మీరురైతుకు గులక రాళ్లు తో గుడిగడ్డమని .రైతు భరోసా కాళ్లకు రాళ్ల చక్రాలు కట్టి మూడుముక్కల రాళ్లల్లమురిపెంగా నడిపిస్తిరి.

# పేదల ఇల్లు కుల్చివేయడమే ప్రజా పాలననా? : డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారి

# టీం అలంపూర్ నియోజకవర్గ ఇంచార్జి బి.మహేష్

**సత్యమేవ జయతే - ఆలంపూర్** అలంపూర్ : నిరుపేద కుటుంబీకుల గోసను జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ద్వారా తెలియజేసిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారి టీం అలంపూర్ నియోజకవర్గ ఇంచార్జి బి.మహేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గం, రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామానికి చెందిన మహాదేవుడు కుటుంబానికి 1990 లో నివసించడానికి ఇల్లు లేకపోతే ఆనాటి ప్రభుత్వం వారికి పచ్చర్ల గ్రామంలో పట్టా స్థలం ఇవ్వడం జరిగింది,అట్టి స్థలంలో వారు 1990 సంవత్సరం నుండి నివాసం ఉంటున్నారు, 3 సంవత్సరాల కిందట అప్పుచేసి ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో గుడిసె వేసుకొని నివసిస్తున్నారు, వారు బ్రతుకుదేరువు కొరకని వివిధ ప్రదేశాలకు వెళ్లి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. నేడు వారు సొంత ఊరికి వస్తే ప్రజా పాలన పేరు మీద అధికారంలో కాంగ్రెస్ పార్టీ, అధికార పార్టీకి చెందిన నాయకుడు రాజోలి మండలం



ఎమ్మార్వో, ఎంపిడిఓ లపై ఒత్తిడి తెచ్చి గుడిసెను కూల్చే విధంగా కుట్ర పడుతున్నాడు, అంతేకాకుండా స్థానిక ఎమ్మార్వో, ఎంపిడిఓ లు పదే పదే వీరు నివసిస్తున్న గుడిసె దగ్గరకు వచ్చి బాధిత కుటుంబానికి చెందిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ, తక్షణమే ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. ఇండ్లు లేని వారికి ఇల్లు ఇస్తాం, స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకపోగా, స్థలం కేటాయించకపోగా ఉన్న గుడిసెలను కూల్చివేయడానికి స్థానిక అధికార పార్టీ నాయకులు కుట్ర పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చి అధికార పార్టీ నాయకుల నుండి రక్షణ కల్పించి మాకు న్యాయం చేయాలని, రాజోలి మండల ఎమ్మార్వో, ఎంపీడీవోల పైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, లేని యెడల కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారి టీం గద్వాల్ నాయకులు ముని,రవి చందర్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి మహిళ ఉపాధ్యాయురాలు

# తల్లి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి

సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : “విద్య లేని వాడు వింత పశువు”'”అని మనం ప్రతి స్కూల్ గోడల పైన చూస్తాము... కానీ చదువుకోకూడదని శాసనాలు చేసి వేదాలను చదువుతే నాలుకలు కోసిన వాళ్ళు, వేదాలను వింటే చెవిలో సీసం పోసి దారుణాలకు పాల్పడిన బ్రాహ్మణులను ఏమనాలో మీరే నిర్ణయించుకోండి.... విద్య లేని వాడు వింత పశువు అనే మాట కంటే విద్య ఉండి వివేకం లేనివాడు వింత పశువుగా ఈ సమాజానికి చెప్పాల్సిన అవసరం ఉంది. తల్లి సావిత్రిబాయి పూలే మహిళలకు చదువు నేర్పే టందుకు పోతా ఉంటే బ్రాహ్మణులు పేడ మీద పోసేవారు అయినా చదువు నేర్పడం ఆపలేదు అందుకే సావిత్రిబాయి పూలే చరిత్రలు మనం అధ్యయనం చేస్తే చాలా విషయాలు మనకు తెలుస్తాయి. వేల సంవత్సరాలు ఈ సమాజం ఆర్థిక, రాజకీయ, సామాజికంగా వెనుకబడడానికి బ్రాహ్మణులు, బ్రాహ్మణిజం సనాతన ధర్మం ప్రధాన కారణం శూద్రులకు,



దళితులకు, స్త్రీలకు, ఆదివాసీలకు చదువు, సంపద, అధికారము, నిషేధించి వారిని కడు బానిసలుగా చేసింది బ్రాహ్మణినిజం.... బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాటం చేసి చదువు, జ్ఞానాన్ని అందించిన తొలి సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేలు

తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని జరుపుకోవడం అంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరాడాలి అని పిలుపునిచ్చారు

మహాత్మ జ్యోతిబాపూలే రాసినటువంటి గులాంగిరి పుస్తకాన్ని అందరూ చదవాలని చదివి అర్థం చేసుకున్న నాడు మనం వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయిన నాడు మనం నిజమైన వారసులమవుతామని మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డీహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్ నాయకులు రామగిరి రాజబాబు మాడిశెట్టి సత్యనారాయణ, పొనగంటి ఏసేపు, మాడిశెట్టి సురేష్, గుర్రం వెంకటేష్, హరికృష్ణ, షబ్బీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ “డాక్టరేట్” అవార్డు పొందిన “సహాయ ఫౌండేషన్”

# వ్యవస్థాపక అధ్యక్షులు “టంకరి శివప్రసాద్ యాదవ్” గారు:-

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : “సహాయ ఫౌండేషన్” అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి “తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ” లాంటి రాష్ట్రాల్లో దాదాపుగా “5000” మందికి పైగా రక్త దానాలు, తెల్ల రక్త కణాల దానాలు, ప్లాస్మా దానాలు, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడటం జరిగింది. ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడానికి గుర్తించినటువంటి “గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ” వారు “తమిళనాడు” రాష్ట్రంలోని “ఊటీ” లో గల “హెచ్,ఎ,డి,పిబిరిసోర్సు సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్” హాల్లో “రామచంద్రపుర్” గ్రామం, మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికి చెందిన “సహాయ ఫౌండేషన్” వ్యవస్థాపక అధ్యక్షులు “టంకరి శివప్రసాద్ యాదవ్” గారికి గౌరవ “డాక్టరేట్” ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో “గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ” చైర్మన్ డా.పి.మన్యుయల్ గారు, వైస్ ఛాన్సర్




ఫార్మర్ జడ్జ్ డా.కె.వెంకటేషన్ గారు, డైరెక్టర్ డా.ఎం.రామచంద్ర గారు, జాయింట్ డైరెక్టర్ డా.ఆరిఫుద్దీన్ గారు, తమిళనాడు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్ కె.సంపత్ గారు, ఊటీ ఎమ్మెల్యే.ఆర్.గణేష్ గారు, కౌన్సిల్ మైన్మర్ ప్రొఫెసర్.డా.జె.రంగరాజన్ గారు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ కె.మనోహర్ గారు, కోయంబత్తూర్ రిటైర్డ్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రామచంద్రన్ గారు, ఇండియా ఎర్త్ క్లాసిక్ విన్నర్ డా.జయ మహేష్ గారు, మైన్మర్ డి,బి,యు ఇంటర్నేషనల్ కాలేజ్ చైర్మన్ టిన్ జాన్ క్యావ్ గారు, గ్రీన్ వాలే ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ వి.ఆర్.ద్రావీయం గారు, డైరెక్టర్ ప్వీస్ట్ మార్ హన్ గారు, ఇండియన్ ఇంప్రూవ్మెంట్ ట్రస్ట్ జాయింట్ డైరెక్టర్ డా.కె.వలర్ మాతి గారు, ఢిల్లీ పబ్లిక్ ఇంటర్నేషనల్ స్కూల్ సౌత్ ఇండియా డైరెక్టర్ ఎ.రామకృష్ణ గారు, పాండిచ్చేరి పోలీస్ ఎస్పీ డా.ఎన్.రామచంద్రన్ గారు, భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ నేషనల్ కమిషనర్ డా.కె.సుకుమారా గారు, మరియ ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగా కొనసాగుతూ

**సత్యమేవ జయతే - కరీంనగర్** కరీంనగర్ : అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ కాంగ్రెస్ నేత కె.కె. మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా అధికారిక గుర్తింపు రాలేదు. తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలోకి రాగానే, మహేందర్ రెడ్డికి నామినేటెడ్ పదవి దక్కుతుందేమోనని ఊహాగానాలు ప్రారంభమయ్యాయి.

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, సిరిసిల్లలో కేసీఆర్ కుమారుడికి వ్యతిరేకంగా పోటీ చేసిన మహేందర్ రెడ్డిని పార్టీ నామినేటెడ్ పదవుల విషయంలో నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన అనుచరులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ నిబద్ధత గల నేతలకు గుర్తింపు కల్పించే పనిలో మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పనిచేస్తున్నట్లు సమాచారం.

గతంలో మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తెరాసలో పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఢిల్లీలో జాతీయ, రాష్ట్ర స్థాయి పార్టీల మద్దతును సమీకరించడంలో కూడా పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అప్పటి జాతీయ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) ప్రధాన సలహాదారుడిగా ఉన్న డి.పి. త్రిపాఠిని కేసీఆర్కు పరిచయం చేయడంలో మహేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా, ఎన్సీపీతో పాటు సీపీఐ,



సీపీఎం, బీఎస్పీ వంటి పార్టీల మద్దతును తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా తీసుకురావడంలో ముందుండారు.

అయితే, కేసీఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడంతో మహేందర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా కేసీఆర్ కుమారుడికి వ్యతిరేకంగా పోటీ చేసి కేవలం 171 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ ఎన్నిక రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తర్వాత తెరాస పార్టీ పలు పదవులు అందజేయాలని యత్నించినా, ఆయన తిరస్కరించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి మహేందర్ రెడ్డి కాంగ్రెస్కు నిబద్ధతతో కొనసాగుతున్నారు.

మహేందర్ రెడ్డి 1989లో న్యాయశాస్త్రంలో పట్టభద్రులై, అదే సంవత్సరంలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ఆ సమయంలో ప్రఖ్యాత సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వద్ద శిష్యరికం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంయుక్త కరీంనగర్ జిల్లాకు అనేక రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు వచ్చాయి. అయినా పార్టీ కోసం ఎంతో కృషి చేసిన చదువుకున్న మహేందర్ రెడ్డిని పట్టించుకోకపోవడం ఆయన అనుచరులను నిరాశకు గురిచేస్తోంది.

అధికారానికి దూరంగా ఉండి, వివాదాలకు దూరంగా ఉన్న మహేందర్ రెడ్డి సేవలకు గౌరవం దక్కాలని, రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి అందించి గౌరవించాలనే ఆకాంక్ష కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

# బోకస్ మాటలు చెప్పుడు కాదు

# బోనస్ ఇంకెప్పుడు ?

## బిఆర్ఎస్ యువ నాయకులు గాజుల కృష్ణారెడ్డి



**సత్యమేవ జయతే//జోగులంబ గద్వాల జిల్లా** గద్వాల జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో మీడియాతో గాజుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేడి దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో గ్రామ రైతులు వరి కొనుగోలు సెంటర్లో ధాన్యం అమ్మీ దాదాపు రెండు నెలలు కావస్తున్నా బోనస్ డబ్బులు రాక రైతు ఇబ్బందులకు గురవుతా ఉంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది అని బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారుకొండాపురం రైతుల బాధలు చూస్తుంటే కన్నీరు ఆగడం లేదు అన్నారు బోనస్ డబ్బులు రాక పెట్టుబడి సాయం ఇవ్వక సాగునీరు అందక అన్నదాత అష్ట కష్టాలపాలై అప్పుల ఊబిలో మునిగారు ఈ ప్రభుత్వానికి కనికరం లేదా అని ప్రశ్నించారు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఈ మొండి ప్రభుత్వం వైఖరి కారణమన్నారు తక్షణమే బోనస్ డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు లేదంటే రైతులతో కలిసి గద్వాల నడిబొడ్డున ధర్నా రాస్తారోకో లతో ఈ గద్వాల గడ్డ దద్దరిల్లుతుందని హెచ్చరించారు

# సంగారెడ్డి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన

# పరితోష్ పంకజ్.



**సత్యమేవజయతే తెలంగాణ** సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పరితోష్ పంకజ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. 2020 బ్యాచ్కు చెందిన పరితోష్ పంకజ్ స్వస్థలం బీహార్ రాష్ట్రం బోజ్పూర్ జిల్లాలోని ఆరా పట్టణం. గతంలో భద్రాచలం అదనపు ఎస్పీగా, భద్రాద్రి కొత్తగూడెం ఓఎస్డిగా బాధ్యతలు నిర్వర్తించారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. డ్యూటి పరంగా లేదా పర్సనల్ గా ఎలాంటి సమస్యలున్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.

# అసత్య ప్రచారాలు

# ఇంకెంతకాలం?

**- ఒక ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అనుచరుడి ఆవేదన**



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : నిజంగా, ఇప్పుడు కోపం రావడం సహజం. ఓ నిజాయితీగల నాయకుడిని, ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని, ఇష్టం వచ్చినట్టు విమర్శించడం, అసత్య ప్రచారాలు చేయడం న్యాయమా? ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారు పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదు. డబ్బు కోసం రాలేదు. అధికారం కోసం రాలేదు. అయితే ఎందుకు వచ్చారు? సామాన్య ప్రజల హక్కుల కోసం , మార్పు కోసం, కొత్త రాజకీయం కోసం! ఉద్యోగంలో ఉన్నప్పుడే లక్షల మందికి మార్గదర్శకుడైన వ్యక్తి, పదవి కోసం రాజీ పడతాడా? నిజంగా ఆయనకు పదవి ముఖ్యం అయితే, ఈ రోజుకి కేంద్ర మంత్రివర్గంలోనే ఒక పదవి ఆయనకు ఉండేది. ఎందుకంటే, ఆయనలాంటి వాళ్లను ఏ పార్టీ అయినా ఆదరించాల్సిందే. కానీ ఆయన రాజీ పడలేదు, ఎవరితోనూ ఒప్పందాలు చేసుకోలేదు, అబద్ధపు వాగ్దానాలు చేయలేదు .కానీ, కొందరికి ఇది నచ్చడం లేదు . అందుకే, అసత్య కథనాలు రాస్తూ, తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారు. ఓడిపోయే స్థానాల్లో మాత్రమే ఛాన్స్ ఇస్తున్నారని, గెలిచే అవకాశాలను ఇతరులకు ఇస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. మీరు నిజంగా న్యాయం గురించి ఆలోచించేవాళ్లైతే, రాష్ట్ర ప్రజల సమస్యల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసి, ప్రజలను మభ్యపెట్టే రోజులు ఇక చాలించాలి . సత్యం ఎప్పుడూ సత్యమే . ప్రజలకు ఎవరు నిజమైన నాయకుడో, ఎవరు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారో బాగా తెలుసు! మీరు ఎంతైనా ప్రచారం చేసినా, ప్రజల హృదయాల్లో నిలిచిపోయే నాయకులను మీరు కిందకు దించలేరు!

## చదువుల తల్లి సావిత్రిబాయి గారి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఆకినపల్లి శిరీష



**సత్యమేవ జయతే - హుజురాబాద్**హుజురాబాద్ : మహిళల విద్యాభివృద్ధికై నిరంతరం పాటుపడుతూ తమ జీవితాలను త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే గారి వర్ధంతి వేడుకలో నివాళు లు అర్పిస్తూ ,ఈతరం మహిళలంతా సావిత్రి బాయ్ గారిని ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ ప్రగతి పథంలో నడవాలని కోరుతూ, ఈరోజు హుజరాబాద్ లో జ్యోతిరావు పూలే వర్ధంతి జయంతి ఉత్సవాల ఇన్చార్జి ఉప శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు కి శిరీష హాజరయ్యారు..
ఈ కార్యక్రమంలో బహుజన ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు టిఆర్ఎస్, కాంగ్రెస్ ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వి 5 విలేఖరి తొగరి శంకర్ ఎలక్ట్రానిక్ మీడియా ములుగు జిల్లా స్టాపర్ బుద్ధారం గ్రామానికి చెందిన తోగర్ శంకర్ గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగినది



సత్యమేవ జయతే - ములుగు ములుగు : ఈ విషయం తెలుసుకున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ తొగరి శంకర్ భౌతిక కాయంపై పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ శంకర్ ప్రభుత్వానికి ప్రజలకు రథసారథిగా పనిచేస్తూ వార్తలు రాసేవారు అని ముంజల కొనియాడారు ప్రశ్నించే గొంతు గగ పని చేసినారని నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి ప్రజల సమస్యలు ప్రజా ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకుపోయిన మహోన్నతమైన వ్యక్తి తోకరి శంకర్ అని ముంజల అన్నారు నిస్వార్థంగా నీతి నిజాయితీగా జర్నలిస్టు వ్యవస్థకు వన్నెతెచ్చిన మహోన్నతమైన వ్యక్తి అని ముంజల అన్నారు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పనిచేసినరు అని ముంజల అన్నారు అంత్యక్రియలు పాల్గొన్న వారు ముంజల బిక్షపతి గౌడ్ వెంట ఉన్నవారు తోకరి రాము కుర్రి ఐలయ్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు బాబురావు గుండు నారాయణ కుర్రి నరేష్ తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్ అశోక్ ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న అశోక్ నక్క రాజు డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## అమెరికాలో భారత సంతతి విద్యార్థిని మిస్సింగ్.. బీచ్ లో ఏం జరిగి ఉంటుంది?



అమెరికాలో భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి(20) మిస్సింగ్ కలకలం రేపుతోంది. కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లిన సుదీక్ష ఓ బీచ్ దగ్గర అదృశ్యమైంది. రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు.. ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సుదీక్ష వర్జీనియాలో పిట్స్‌బర్గ్ యూనివర్సిటీలో చదువుకుంటోంది. అయితే, గత వారం ఆమె తన ఫ్రెండ్స్‌తో కలిసి కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లారు. ఈ క్రమంలో మార్చి 6న స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ దగ్గర బీచ్ మిస్ అయినట్లు ఫ్రెండ్స్ చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా సెర్చింగ్ చేస్తున్నారు. అయితే సుదీక్ష ఆచూకీఅమెరికాలో భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి(20) మిస్సింగ్ కలకలం రేపుతోంది. కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లిన సుదీక్ష ఓ బీచ్ దగ్గర అదృశ్యమైంది. రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు.. ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సుదీక్ష వర్జీనియాలో పిట్స్‌బర్గ్ యూనివర్సిటీలో చదువుకుంటోంది. అయితే, గత వారం ఆమె తన ఫ్రెండ్స్‌తో కలిసి కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లారు. ఈ క్రమంలో మార్చి 6న స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ దగ్గర బీచ్ మిస్ అయినట్లు ఫ్రెండ్స్ చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా సెర్చింగ్ చేస్తున్నారు. అయితే సుదీక్ష ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత వారం ఆమె తన స్నేహితులతో కలిసి కరేబియన్ దేశానికి విహారయాత్రకు వెళ్లారు. ఐదుగురు అమ్మాయిలతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యటక పట్టణమైన ప్యూంటా కానా ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలో మార్చి ఆరో తేదీన స్థానికంగా ఉన్న రియూ రిపబ్లికా రిసార్ట్ వద్ద బీచ్ వెంట నడుచుకుంటూ కనిపించారు. ఆ తర్వాత ఆమె తిరిగి రాకపోవడంతో స్నేహితులు ఆందోళనకు గురై పోలీసులను సంప్రదించారు.

# రన్యా రావు వెనకున్న ఆ మంత్రి ఎవరు?

# కర్ణాటక అసెంబ్లీలో బంగారం స్మగ్లింగ్‌పై రచ్చ

నటి రన్యా రావు బంగారం అక్రమ రవాణా కేసు విషయంలో కర్ణాటక అసెంబ్లీలో తీవ్ర దుమారం రేగింది. ఆమె అరెస్టు వెనుక ఒక మంత్రి ఉన్నారని బీజేపీ ఆరోపించగా, హోం మంత్రి పరమేశ్వర్ తమకు సమాచారం లేదని అన్నారు. ప్రతిపక్షం మాత్రం ప్రభుత్వం ఎవరినో రక్షిస్తోందని ఆరోపించింది. ఈ వివాదం అసెంబ్లీలో గందరగోళాన్ని సృష్టించింది.బంగారాన్ని అక్రమంగా రవాణా చేస్తూ నటి రన్యా రావు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కర్ణాటక అసెంబ్లీలో రచ్చ రచ్చ జరిగింది. అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయిన నటి రన్యా రావు వెనుక ఉన్న మంత్రి ఎవరే విషయంపై తీవ్ర కలకలం రేగింది. ఆమె వెనుక ఉన్నది ఎవరో బహిర్గతం చేయాలంటూ సభలోని బీజేపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో కొద్ది సేపు తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. ఈ కేసు గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని హోంమంత్రి చెప్పడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మండిపడ్డారు. నటి రన్యా రావు కేసుకు సంబంధించి, బంగారం స్మగ్లింగ్ వెనుక ఉన్న మంత్రి ఎవరు? అని బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సభలో ప్రశ్న లేవనెత్తారు. అయితే ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హోంమంత్రి పరమేశ్వర తనకు తెలియదని చెప్పడంతో ఒక్కసారిగా సభలో వివాదం చెలరేగింది.
అయితే సభలో మంత్రి ఎవరో చెప్పకపోయినా.. బంగారం అక్రమ రవాణా వెనుక బడా నేత ఉన్నట్లు సమాచారం. ఆదివారం ఈ కేసు వెనుక మంత్రి ఉన్నారని బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం కూడా ఇదే అంశం సభలో లేవనెత్తడంతో గందరగోళం చోటు చేసుకుంది. అసెంబ్లీ జీరో అవర్ సందర్భంగా ఈ అంశాన్ని లేవనెత్తిన కర్కల బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, బంగారం అక్రమ రవాణాకు పోలీసులే ప్రోటోకాల్ ఇచ్చారని అనుమానం వ్యక్తం చేశారు. దీని వెనుక మంత్రి ఎవరో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. దీనిపై హోంమంత్రి పరమేశ్వర్ స్పందిస్తూ.. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని అన్నారు.





ఈ కేసు గురించి మీకు ఎంత తెలుసో, తమకూ అంతే తెలుసని అన్నారు. ఆ మంత్రి ఎవరో సీబీఐ కనుక్కోవాలని ఆయన అన్నారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని సునీల్ కుమార్ దీన్ని మీరే సీబీఐకి ఇవ్వండి అని డిమాండ్ చేశారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి వెల్లడించారు. కానీ, బీజేపీ ఎమ్మెల్యే మాత్రం.. ఎవరినో రక్షించడానికి ఇదంతా జరుగుతుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పీకర్ ఖాదర్ జోక్యం చేసుకుని కేసు దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అయితే ఈ కేసులో రన్యా రావు వెనుక ఒక మంత్రి ఉండి బంగారం అక్రమ రవాణా చేయించారనే ఆరోపణలు కర్ణాటక ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. అలాగే బీజేపీ అంశాన్ని బలంగా పట్టుకుంది.

# దేశంలో ఇంత మంది శాకాహారులున్నారా..?

# అక్కడ ముక్క ముట్టుకుంటే నేరం..

సాధారణంగా, వివిధ దేశాలలో నివసించే ప్రజలు వేర్వేరు ఆహారపు అలవాట్లు, సంస్కృతి, భాష మరియు మతాన్ని అనుసరిస్తారు. కానీ ప్రపంచంలో ఒకే ఒక్క నగరంలో మాంసాహారం తినడం శిక్షార్హమైన నేరం అని నేను మీకు చెబితే మీరు నమ్ముతారా? అసలు మన దేశంలో ఇలాంటి ఈ ప్రాంతం ఉందని చాలా మందికి తెలియదు. అంతేకాదు దేశంలో ఈ ఒక్కచోటే కాదు మనకు తెలియని ఎన్నో ప్రాంతాలు మాంసాహారాన్ని స్వచ్ఛందంగా వదిలేసి జీవిస్తున్నారు.
%గుజరాత్‌లోని భావ్‌నగర్ జిల్లాలోని పాలిటానా నగరం మాంసాహార ఆహార అమ్మకం మరియు వినియోగాన్ని నిషేధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి నగరంగా చరిత్ర సృష్టించింది. మన దేశంలో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా మొదటి శాకాహార నగరంగా ప్రసిద్దిగంచింది. అందుకనే శాకాహారులకు స్వర్గధామం. ఎందుకంటే ఈ ప్రదేశంలో నివసించే చాలా మంది ప్రజలు కఠినమైన శాఖాహారులుగా ప్రసిద్ధి చెందిన జైనులు. అందువల్ల ఈ నగరంలో పూర్తిగా శాఖాహార ఆహారాన్ని మాత్రమే అందిస్తారు. నగరంలో 250 కి పైగా మాంసం దుకాణాలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ 200 మందికి పైగా జైన సన్యాసులు చేపట్టిన నిరసన ఫలితంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంలో, పాలిటానా నగరం ప్రపంచంలోనే మాంసాహార ఆహార అమ్మకం మరియు వినియోగాన్ని నిషేధించిన మొట్టమొదటి నగరంగా ప్రసిద్ధి చెందింది.

అగ్రస్థానంలో రాజస్తాన్..
ఇక మన దేశంలో ఎక్కువ శాఖాహారం తినే రాష్ట్రాల జాబితాను పరిశీలిస్తే రాజస్థాన్ అగ్రస్థానంలో ఉంది. రాజస్థాన్ జనాభాలో 74.9% మంది శాఖాహారులు ఉన్నారంట. ఇక రెండో స్థానంలో హరియాణా ఉంది. అక్కడ జనాభాలో 69.25% మంది శాకాహారులు ఉన్నారు. పంజాబ్ మూడో స్థానంలో ఉంది. రాష్ట్రం గోధుమలను అత్యధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇక్కడి జనాభాలో





66.75% శాఖాహారులు ఉన్నారు. ఇక గుజరాత్ నాలుగో స్థానంలో ఉంది.. గుజరాత్ లో 60.95% మంది శాఖాహారులే.
ఇంతమంది వెజిటేరియన్లా?
మధ్యప్రదేశ్ ఐదో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో సుమారు 50.6% జనాభా శాఖాహారులు ఉన్నారు. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ ఆరోస్థానంలో ఉంది. రాష్ట్రంలో అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.. ఇక్కడి జనాభాలో 47.1% మంది శాఖాహారులు ఉన్నారంట.

రాజధానిలోనూ ఇదే తీరు..
మహారాష్ట్రలో కూడా ఎక్కువ మంది శాఖాహారులు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 40.2% మంది శాఖాహారులు ఉన్నారు. ఇక జాబితాలో ఢిల్లీ 8వ స్థానంలో ఉంది. దేశ రాజధానిలో అనేక రాష్ట్రాలు నివసిస్తున్నప్పటికీ, దాని జనాభాలో 39.5% మంది శాఖాహారులు ఉన్నారంట. ఇక ఉత్తరాఖండ్ లో 27.35 శాతం మంది, కర్ణాటకలో 21.1 శాతం మంది శాఖాహారులు ఉన్నారు.

గంగానది తీరాన నిషేధం..
పవిత్ర గంగా నది తీరాన్న వెలసిన నగరం హరిద్వార్ లో మాంసాహారం నిషేధం. ఇక తమిళనాడు నడి బొడ్డు ఉన్న మధురై, హిందువుల ఆరాధ్య దైవం శ్రీ రాముని జన్మస్థలం అయిన అయోధ్య, తమిళనాడులోని మధురై, ఉత్తర్ ప్రదేశ్ లోని బృందావన్ లో మాంసాహారం దొరకదు.

# గ్రూప్-1 మార్కులు వెల్లడి

**టిజిపిఎస్‌సి వెబ్‌సైట్‌లో మెయిన్స్ మార్కుల జాబితా 24వ తేదీ వరకు రీకౌంటింగ్ దరఖాస్తులకు ఆహ్వానం నేడు గ్రూప్ 2 ఫలితాలు**



హైదరాబాద్: రాష్ట్రంలో గ్రూప్- 1 పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన ప్రొవిజినల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) విడుదల చేసింది. టిజిపిఎస్‌సి కార్యాలయంలో సోమవారం కమిషన్ సభ్యులతో కలిసి చైర్మన్ బుర్రా వెంకటేశం గ్రూప్1 మెయిన్స్‌లో పేపర్ల వారీగా అభ్యర్థులు పొందిన మార్కుల జాబితాను విడుదల చేశారు. గత ఏడాదిలో జరిగిన గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరయ్యా రు.
టిజిపిఎస్‌సి అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ టిజిపిఎస్‌సి ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి పేపర్ల వారీగా మార్కులను పొందొచ్చు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు.. మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్‌లలో అందుబాటులో ఉంచారు. ఈ మార్కులను ఈ నెల 16 సాయంత్రం 5 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు మెయిన్స్‌లో సాధించిన మార్కుల షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని కమిషన్ సూచించింది.
గ్రూప్ 1 మెయిన్స్‌లో అభ్యర్థులు తమ మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు టిజిపిఎస్‌సి అవకాశం కల్పించింది. అభ్యర్థులు టిజిపిఎస్‌సి వెబ్‌సైట్‌లో సోమవారం(మార్చి 10) నుంచి ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. తుది జనరల్ ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసి.. దాని ఆధారంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలవనున్నారు. నోటిఫికేషన్‌లో సూచించినట్లుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని టిజిపిఎస్‌సి సూచించింది. షెడ్యూల్ ప్రకారం మంగళవారం గ్రూప్ 2 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) ప్రకటించనున్నది. ఆ తర్వాత ఈనెల 19 వరకు గ్రూప్- 3 సహా ఇతర పరీక్షల ఫలితాలను వెల్లడించనున్నట్లు కమిషన్ తెలిపింది. ఈనెల 14న గ్రూప్- 3 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేస్తారు. వీటితో పాటుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈనెల 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల జనరల్ ర్యాంకింగ్ జాబితా ఈనెల 19న ప్రకటించనున్నారు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాలు, 783 గ్రూప్ -2, 1,365 గ్రూప్ -3 పోస్టులతో పాటు 581 వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు గతంలో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.అభ్యర్థులు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : గ్రూప్-1 పోస్టులపై తప్పుడు వార్తలను టిజిపిఎస్‌సి ఖండించింది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఈ నెల 5న టిజిపిఎస్‌సి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తప్పుడు వార్తలపై పోలీసులకు టిజిపిఎస్‌సి అధికారులు ఫిర్యాదు చేశారు. గ్రూప్-1 మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని కమిషన్ వెల్లడించింది. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు ఉంచుతామని, గ్రూప్-1 నియామక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేసింది. ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని టిజిపిఎస్‌సి విజ్ఞప్తి చేసింది.

# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్-కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో

# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం



అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ - బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటీ, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హోటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.

# పుష్పగిరిపై వింత




జరిగిన కథ : మాళవరాజ్యం శత్రువుల వశమైంది. రాజైన ధర్మపాలుని ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు అదృష్టదీపుడు. గొల్లవారి వద్ద పెరిగినా, తన తెలివితేటలతో భారతావనిలోనే గొప్ప చక్రవర్తిగా పేరు గడించాడు. తన సోదరుణ్ని, తల్లిదండ్రులను కలుసుకునే క్రమంలో.. విదర్భ యువరాణిని గాంధర్వ వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పుష్పగిరిలో ఒక బ్రాహ్మణుని కలిశాడు. "అయ్యా! మాది కౌశాంబి. నేను మాళవ ప్రభువైన ధర్మపాలుని పురోహితుణ్ని. నేటికి సరిగ్గా పద్దెనిమిదేళ్ల కింద మా రాజ్యం శత్రువుల పరమైంది. మా రాజుగారు అప్పటినుంచి బందీగానే ఉన్నారు. మేమంతా పరదేశీయుల పాలనలో నానా అగచాట్లూ పడుతున్నాం. మీరు అచ్చంగా మా రాజుగారి పోలికలోనే ఉన్నారు. మీరెవరో తెలుసుకోవచ్చా?" అని ప్రశ్నించాడు బ్రాహ్మణుడు. అదృష్టదీపుడికి తానెవరో చక్కగా బోధపడింది. కానీ, ఆ విషయాన్ని బ్రాహ్మణుడితో పంచుకోలేదు. మాళవదేశం గురించి, ధర్మపాలునికి జరిగిన అన్యాయం గురించి మరికొన్ని ప్రశ్నలడిగి తెలుసుకున్నాడు.

**ఆ తరువాత బలభద్రుణ్ని దూరంగా తీసుకుపోయి..**

"మిత్రమా! అంగడివీధిలో నావంటి వాణ్ని చూశానని చెప్పావు. ఆరోజు సన్యాసి చెప్పిన జోస్యం ప్రకారం నాకు తమ్ముడు, తల్లిదండ్రులు ఉన్నారట. ఇప్పుడీ బ్రాహ్మణుడేమో మాళవ రాజ్యాధిపతి నా తండ్రి కావచ్చని చెబుతున్నాడు. ఈ మూడూ కలిపి చూస్తే.. అవన్నీ నిజాలేనని అనిపిస్తున్నది. పద.. నువ్వు ఇందాక చూసిన కుర్రవాడెవరో కనుక్కుందాం" అంటూ ముందుకు నడిచాడు. అంతకుముందు బండిమీద బందీగా రాజభటులు తీసుకువెళ్లిన కుర్రవాని పేరు హారిదత్తుడని తెలిసింది. పుష్పగిరి ప్రభువైన రాజవాహనుడి కుమార్తె ప్రియంవద అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక పోయినందువల్ల అతనికి ఉరిశిక్ష పడింది.

"ఎలాగైనా అతణ్ని రక్షించాలి. నేనిప్పుడే పోయి రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతానని మాటిచ్చి, అతణ్ని విడిపిస్తాను".. అన్నాడు అదృష్టదీపుడు.

"మిత్రమా! తొందరపడకు. ఆ రాకుమారి అడిగే ప్రశ్నలేమిటో తెలియకుండా ముందుగానే సవాలు స్వీకరించడం ప్రమాదం" చెప్పాడు బలభద్రుడు.

"నాకేమీ పరవాలేదు. ఎలాగైనా అతను బతికితే చాలు. మిత్రగుప్తుడనేవాడు రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతాడని, రాజుగారితో మాట్లాడేంత వరకూ ఉరిశిక్షను ఆపమని భటులతో చెప్పు. సమయం లేదు. పదపద" అంటూ.. మిత్రుణ్ని వధ్యశాలకు పంపాడు అదృష్టదీపుడు.

తాను నేరుగా రాజాస్థానానికి వెళ్లాడు. రాజవాహనునికి నమస్కరించి..

"అయ్యా! మాది కాశీపురం. నా పేరు మిత్రగుప్తుడు. నేను మీ కూతురు వేసిన ప్రశ్నలకు నెల రోజుల లోపుగా సమాధానాలు ఇస్తాను. కానీ, నాకోసం కాదు.. మీరు ఉరిశిక్ష వేసిన హారిదత్తుని కోసం ఆ సమాధానాలు చెప్పబోతున్నాను. దయచేసి శిక్ష రద్దు చేయండి. నేను జవాబులు ఇవ్వ లేకపోతే అతని బదులుగా నన్నే ఉరి తీయించవచ్చు" అన్నాడు అదృష్టదీపుడు.

అంతా విన్న రాజవాహనుడు విచారం వ్యక్తం చేశాడు.

"ఇప్పటికే హారిదత్తుని విషయంలోనే ప్రజలు నన్ను నానారకాలుగా నిందిస్తున్నారు. అయినా మా అమ్మాయి చేపట్టిన వ్రతం ప్రకారం సమాధానం చెబుతానని ముందుకువచ్చి, చెప్పలేకపోతే ఉరి తీయకతప్పదు. ఏది ఏమైనా నీకోసం అతని శిక్షను ఆపగలను. కానీ, విడుదల చేయలేను. నువ్వు సమాధానం చెప్పలేకపోతే నిన్ను, అతణ్ని కూడా శిక్షించాల్సి వస్తుంది" అని హెచ్చరించాడు.

దానికి అదృష్టదీపుడు అంగీకరించాడు. హారిదత్తునికి శిక్ష నిలిపేయాల్సిందిగా మహారాజు ఆజ్ఞాపత్రిక రాసిచ్చాడు. ఆ తరువాత.. "మహారాజా! మీ కుమార్తె అడగాలనుకున్న ప్రశ్నలేంటో తెలుసుకోవచ్చా?" అని అడిగాడు అదృష్టదీపుడు. అప్పుడు రాజవాహనుడు ఆ ప్రశ్నల పత్రికను తెప్పించాడు. అందులో కొన్ని ప్రశ్నలు పద్యరూపంలో ఉన్నాయి. ఆ పద్యాల సారాంశమేమిటంటే.. 'భువనేశ్వరీ దేవికి ఎన్ని ముఖాలున్నాయి? ఆయా ముఖాలు ఏయే రంగుల్లో ఉంటాయి? ఆమె ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయంలో కనిపించే లిపి ఏమిటి?.. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిని రాకుమార్తె ప్రాణాధీశునిగా వరించాలి. చెప్పలేని వారికి మరణశిక్ష విధించాలి. ఇది భువనేశ్వరీ మాత ఆజ్ఞ'.. ఆ పత్రికను ఒకటికి రెండుసార్లు చదివి, తిరిగి మహారాజుకు ఇచ్చేశాడు అదృష్టదీపుడు. రాజాస్థానంనుంచి బయటపడి మిత్రుడు బలభద్రుణ్ని కలుసుకున్నాడు. అతనికి ఆ ప్రశ్నలు వివరించి చెప్పాడు.

"ఏమిటీ తలాతోకా లేని ప్రశ్నలు? ఆమె ఎక్కడో చూసిన భువనేశ్వరి ఆలయం మనకెలా తెలుస్తుంది? అందుకే తొందరవద్దని నేను ముందుగానే హెచ్చరించాను. నువ్వే వినలేదు. ఈ ప్రశ్నలకు ఎవడూ సమాధానం చెప్పలేడు. ఇప్పటికే ఎంతోమంది చెప్పలేక మరణించారని చెప్పుకొంటున్నారు. మిత్రమా! నువ్వు ఏమైపోతావోనని నాకు బెంగగా ఉంది" అన్నాడు బలభద్రుడు.

"మరేమీ పరవాలేదు. నాకింకా నెలరోజుల ఆయుర్దాయం ఉంది. అప్పటిలోగా మనం ఎలాగైనా ఆ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. అందుకోసం ప్రియంవదను రహస్యంగా అనుసరించాలి. నువ్వొక పనిచెయ్యి. ప్రియంవద పరిచారికలలో ఎవరితోనైనా ఎలాగో ఒకలా స్నేహం చేసుకో. ఆమె ద్వారా ప్రియంవద తరచుగా ఎక్కడెక్కడికి వెళ్తుందో, ఆమె అభిరుచులు ఎలాంటివో తెలుసుకో. వాటిని బట్టి మనకేమైనా ఆధారాలు దొరకవచ్చు" అని చెప్పాడు అదృష్టదీపుడు. అతను చెప్పినట్లుగానే ప్రియంవద చెలికత్తె అయిన కలహంసికతో పరిచయం పెంచుకున్నాడు బలభద్రుడు. ఆమె ద్వారా.. ప్రియంవద ప్రతి శుక్రవారం కేళీశైలానికి వెళ్తుందని తెలుసుకున్నాడు. ఎవరి కంటా పడకుండా ఆమెను అనుసరించి, అదృష్టదీపుడు కూడా పుష్పగిరి పట్టణానికి ఉత్తరదిక్కున ఉన్న కేళీశైలానికి వెళ్లాడు. ప్రియంవదతోపాటు అక్కడ పదిమంది పరిచారికలు ఉన్నారు. వారందరూ ఆ కొండకింది వరకూ ఆమెతో కలిసే వచ్చారు. కానీ, ఆ శిఖరంపైకి మాత్రం ప్రియంవద ఒంటరిగా వెళ్లింది. ఆమె పైకి వెళ్లడం చూసి, అదృష్టదీపుడు వేరే దిక్కునుంచి కొండ కొమ్ముపైకి వెళ్లి చూశాడు. అక్కడ ప్రియంవద కనిపించలేదు. ఎలా మాయమైందో అర్థంకాక అదృష్టదీపుడు తబ్బిబ్బు పడ్డాడు. తిరిగి కొండపాదం వద్ద ఉన్న పరిచారికల దగ్గరికి వచ్చాడు. అప్పటికి ప్రియంవద కొండపైనుంచి దిగివచ్చింది. ఆమె చేతిలో దేవీపూజ చేసిన పళ్లెం ఉంది. పరిచారికలు ఆ పళ్లేన్ని అందుకున్నారు. ఆ తరువాత

**వాళ్లందరూ పల్లకి ఎక్కి అక్కడినుంచి వెళ్లిపోయారు.**

అదృష్టదీపుడు మాత్రం అక్కడే ఉండిపోయాడు.

'కొండపైనే భువనేశ్వరీదేవి ఆలయం ఉండి ఉండాలి. ఎక్కడుందో కనిపెట్టాలి!' అనుకుంటూ అదృష్టదీపుడు మళ్లీ కొండపైకి వెళ్లాడు. సుమారుగా 6 కిలోమీటర్ల చుట్టుకొలతతో, సమచతురస్రంగా, ఎక్కడానికి అనువుగా ఉన్నది ఆ కొండ. అక్కడంతా తుప్పలే కానీ, దట్టమైన అడవి లేదు. ఎంతగా వెతికినా ఏమీ కనిపించలేదు.

చివరికి విరక్తి కలిగి కొండదిగి పట్టణంలోకి వెళ్లిపోయాడు. బలభద్రునితో అనేకరకాల ప్రశ్నలు అడిగించి, కలహంసిక నుంచి సమాధానాలు రాబట్టాడు. ఆమె మాటల్ని బట్టి.. ఆ కొండపైనే కీలకమైంది ఉన్నదని అదృష్టదీపునికి అర్థమైంది. కానీ, ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా ఉంది. పట్టుదలగా ప్రతిరోజూ వెళ్తూ.. అణువణువూ, ప్రతి పొదా గాలించసాగాడు. ఆ వెతుకులాటలోనే వారంరోజులు గడిచిపోయాయి. మళ్లీ శుక్రవారంనాడు ప్రియంవద కొండకు రానేవచ్చింది. అదృష్టదీపుడు ఆమెకు తెలియకుండా మరోసారి నీడలా అనుసరించాడు.

చేతిలో పూజాద్రవ్యాలున్న పళ్లెంతో కొండ ఎక్కుతున్న ప్రియంవద.. ఉన్నట్లుండి ఒకచోట గాలిలో గాలిలా కలిసిపోయింది. తాను చూస్తున్నది కలనో.. వైష్ణవమాయనో.. అదృష్టదీపునికి అర్థం కాలేదు. ప్రియంవద మాయమైనచోట గాలిలో చేతులతో కలయదిప్పి చూశాడు. అక్కడ మనుషుల తాలూకు స్పర్శ ఏమీ లేదు. కొండమీద అవే పాత తుప్పలు తప్ప, వెలుగునీడల్లో మార్పులు లేవు. జరిగిన దానికి విస్తుపోతూ చాలాసేపు ఒక పొదనీడలో కూర్చున్నాడు. చూస్తుండగానే ప్రియంవద ఎలా వెళ్లిందో.. అలాగే తిరిగి వచ్చింది. భూమ్యాకాశాల మధ్య ఏ ఆలంబన లేకుండా దేవతాస్త్రీ మాదిరిగా స్వేచ్ఛగా కొండ దిగివెళ్లడం ప్రారంభించింది. 'ఈ రహస్యం ఏమిటో ఛేదించిగానీ ఊళ్లోకి వెళ్లకూడదు' అని గట్టిగా తీర్మానించుకున్నాడు అదృష్టదీపుడు. చీకటిపడినా కొండ దిగకుండా గాలింపు కొనసాగించాడు. ఫలితం ఏమీ కనిపించలేదు. పొద్దుపోయిన తరువాత ఒకచోట ఉత్తరీయం పరుచుకుని, నిద్రకు ఉపక్రమించాడు.

వెల్లకిలా పడుకుని, కండ్లు తెరిచి చూసేసరికి అల్లంత దూరాన జిగేల్మంటూ వెలుగులు విరజిమ్ముతున్న ఒక దివ్యదేవాలయం దర్శనమిచ్చింది. 'ఏమిటీ వింత?' అనుకుని, ఆశ్చర్యంతోలేచి కూర్చునేసరికి వెలుగులు లేవు.. ఆలయమూ లేదు.

'వట్టి భ్రాంతి కాబోలు!' అనుకుని మేను వాల్చేసరికి.. మళ్లీ ఆ దేవాలయం దర్శనమిచ్చింది. అలా మరో రెండుసార్లు అదేరకంగా పరీక్షించిన తరువాత.. కీలకం అంతా తన ఉత్తరీయం కిందనున్న గడ్డిమొక్కల్లో ఉన్నదని అర్థం చేసుకున్నాడు. ఉత్తరీయాన్ని జరుపుతూ దానికింద ఉన్న ఒక్కో మొక్కనూ తడిమి చూడటం మొదలుపెట్టాడు. కేవలం ఒక మొక్కను పట్టుకున్నప్పుడు మాత్రమే ఆ ఆలయం దర్శనమిస్తున్నదని గ్రహించాడు. తన మొలలో ఉన్న బాకును తీసి, ఆ మొక్కను మొదలంటా కోసి చేతిలో పట్టుకున్నాడు. ఆ సమయంలో అతని కుడికన్ను, కుడిభుజం, కుడితొడ అదరసాగాయి. ఆ శుభసూచకాలను కనిపెట్టి, సంతోషంతో తనముందు కనిపిస్తున్న ఆలయంలోకి ప్రవేశించాడు. రత్నకాంతులతో ధగధగలాడుతున్న ఆలయ ద్వారానికి రెండువైపులా ద్వారపాలకుల విగ్రహాలున్నాయి. అతను ఆ విగ్రహాలను చూసి, నిజమైన స్త్రీలేమోనని భ్రమపడ్డాడు. కాదని తెలుసుకుని, చుట్టూ పరికిస్తూ లోపల అడుగుపెట్టాడు. మణిస్తంభాలతో ప్రకాశిస్తున్న ఆ మందిరాన్ని చూడగానే దిగ్భ్రమ కలిగింది. అందులో అనేక గదులు ఉన్నాయి. అవన్నీ రత్నాలు పొదిగిన తలుపులతో మూసి ఉన్నాయి. వాటిలోని వింతలు కనిపెట్టాలని సాహసంతో ఒక తలుపు తెరిచి చూశాడు. ఒక్కసారిగా కండ్లు మిరుమిట్లు గొలిపాయి. పెద్ద ఉసిరికాయలంత వజ్రాలు గుట్టలు పోసి ఉన్నాయి. దోసెడు వజ్రాలు తీసి ఉత్తరీయంలో మూటగట్టుకున్నాడు. మరోగది తలుపు తీసేసరికి వైడూర్యాలు కనిపించాయి. ఇక వరుసగా ప్రతిగదిలో రత్నాలు, బంగారు నాణేలు.. ఇలా వరుసగా నవనిధులూ అతనికి దొరికాయి. ఆ విశేషాలన్నీ చూసుకుంటూ మందిరంలో తిరుగుతుండగా.. ఒక మూలన మెట్లు కనిపించాయి. వాటిని అనుసరించి పైకి వెళ్లాడు. మామూలు కండ్లు చూడలేనంత గొప్ప వెలుగు తప్ప అక్కడేమీ లేదు. కొంతసేపు కండ్లు మూసుకుని, నిదానంగా తెరిచేసరికి.. వెలుగంతా పోయి, తేటతెల్లంగా కనిపించ సాగింది. అక్కడి గోడలలో రత్నాలు పొదిగి ఉన్నాయి. నేలపై రత్నకంబళి పరిచి ఉంది. దూరంగా ఒక బంగారు శక్తి విగ్రహం కనిపించింది. రెండుచేతులు, మూడుతలలు గల ఆ శక్తి విగ్రహం భయం గొలిపేలా ఉంది.

పెరుగుతున్న గుండెవేగాన్ని ఎలాగో అణుచుకుంటూ ఆ విగ్రహాన్ని పరీక్షించి చూడగా, దాని వెనుక మళ్లీ మెట్ల మార్గం కనిపించింది. ఆ మెట్లెక్కి పైకి వెళ్లగా దేవీ సన్నిధానం గోచరించింది. ఐదు వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతోనూ, పది చేతులతోనూ.. అఖిల భువనాలనూ కాచి రక్షించగల తేజస్సుతోనూ ఒప్పుతున్న ఆ మహాదేవీ పీఠంపైన.. 'భువనేశ్వరీ మాత' అని రాసి ఉంది. ఆమె వెనుకగోడ మీద.. 'ఎవరికీ చేజిక్కని ఔషధ తీగను చేతపట్టుకుని ఎవడు ఈ ఆలయ ప్రవేశం చేస్తాడో.. అతనే ఇక్కడున్న నిధులన్నిటికీ అధికారి అవుతాడు. నా ప్రియభక్తురాలైన ప్రియంవదకు భర్త అవుతాడు' అని అర్థం వచ్చే పద్యం రాసి ఉంది.

**దానిని చూసి..**

'అయ్యయ్యో! నేను ఈ కష్టాలన్నీ పడింది హారిదత్తుని కోసమే కానీ, నాకోసం కాదు కదా! అతను వలచిన ప్రియంవదను నేనెలా చేపట్టగలను?! సరే! ముందు అతని ప్రాణాలు రక్షించగలిగితే.. ఆ పై సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు' అనుకున్నాడు అదృష్టదీపుడు.

ముందుగా భువనేశ్వరీదేవిని అర్చించాలనే సంకల్పంతో తాను తెచ్చిన ఔషధ తీగను పరాకుగా కిందపెట్టి, ఆమె ఎదుట సాష్టాంగ నమస్కారం చేశాడు. కొంతసేపు భక్తిపూర్వకంగా ధ్యానం చేసి, కండ్లు తెరిచి చూసేసరికి అక్కడ దేవీ ఆలయం లేదు. పచ్చికలు, తుప్పలు, శిలలు తప్ప.. మరేమీ లేవు.

# విక్రమార్కుని మనుమడు

**మణిసిద్ధుడు అనే యతి కాశీయాత్ర చేయాలనుకున్నాడు. యాత్రలకు ఒంటరిగా వెళ్లకూడదనే నియమాన్ని అనుసరించి, తోడుగా రమ్మని గోపాలుణ్ని కోరాడు. అయితే తనకు కథలంటే ఇష్టమని, దారిమధ్యలో కనిపించిన విశేషాలన్నీ చెబితే తప్ప.. తాను రానని మెలిక పెట్టాడు గోపాలుడు. మణిసిద్ధుని వద్ద ఒక మణి ఉంది. ఆ మణిసాయంతో వాళ్లిద్దరూ చెప్పుకొన్న కథలే కాశీమజిలీలు. వీటిని 1930వ దశకంలో మధిర సుబ్బన్నదీక్షిత కవి రచించారు. ఉజ్జయినీ నగరం వెలాతెలా పోతున్నది. విక్రమార్క చక్రవర్తి రెండువేల సంవత్సరాలు ప్రజారంజకంగా పాలించి, ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించడానికి వెళ్లిపోయాడు. అతని కొడుకైన కీర్తికేతునికి పట్టాభిషేకం జరిగింది. కీర్తికేతుడు రాజ్యానికి వస్తూనే మంత్రులను పిలిచి..**



"కోశాగారంలో నిల్వలెంత ఉన్నాయి?" అని ఆరాతీశాడు.

"మహా అయితే ఓ పదిరోజుల ఖర్చులకు సరిపోతాయి మహారాజా!" అన్నారు వారు.

"ఇంత విశాలమైన రాజ్యంలో ఓ ఏడాదికి కూడా ఆదాయ నిల్వలు లేవా!? ఇదెక్కడి విడ్డూరం?!" అని విస్తుపోయాడు కీర్తికేతుడు.

"మహారాజా! తమ తండ్రిగారు జగద్విఖ్యాతులైన చక్రవర్తి అనే మాట నిజమే. రాజ్యం మాత్రం చాలా చిన్నదే! ఇదిగో ఈ పటం చూడండి. మనదేశం ఇంత మాత్రమే! విక్రమార్కుల వారెప్పుడూ దండయాత్రలు చేసి, ఇతర రాజ్యాలను ఆక్రమించలేదు. ఒకవేళ యుద్ధాలు సంభవించినా.. గెలిచిన రాజ్యాలను ఆయా రాజ్యాల వారసులకే తిరిగి ఇచ్చేసేవారు" అని వివరించారు మంత్రులు.

"పోనీలెండి ఈ కాస్తయినా మిగిల్చారు. ఇందులో వ్యవసాయ భూములపై పన్ను రాబడి ఉండాలి కదా!. ఇతర పన్నులు కూడా వేస్తారు కదా! అవన్నీ ఏమైపోయినట్లు?!" అడిగాడు కీర్తికేతుడు దేశపటాన్ని చూపిస్తూ.

**అందుకు మంత్రులు..**

"మహారాజా! దేవబ్రాహ్మణ మాన్యాలపై పన్నులు లేవు. అవి రెండూ తీసేయగా పన్నులు వసూలయ్యే భూమి అతి స్వల్పం. ఆ ఆదాయం కూడా దానధర్మాలకు, సత్రాల నిర్వహణకు బొటాబొటిగా సరిపోతుంది. ఇక పై ఖర్చులన్నీ మన దివాణం నుంచి వెళ్లాల్సినవే కదా!" అని వివరించారు.

"ఇలా అయితే ఈ రాజ్యాన్ని పాలించడానికి కావాల్సిన సంపదంతా ఎక్కడినుంచి వస్తుంది?".

"విక్రమార్కుల వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు ఆకాశం నుంచి ధనం కురిసేది. ఆ ధనాన్ని నిల్వపెట్టుకోవడం వారికెప్పుడూ అలవాటు లేదు మహారాజా!".

**కీర్తికేతుడు ఆ మాటలకు చిరాకు పడ్డాడు.**

"ఆహా! చాలు చాలు. ఈ భరతఖండాన్ని ఏలిన చక్రవర్తులలో తనంతటివాడు తానని పేరుపడిన విక్రమార్కులవారు ఆఖరికి.. కొడుక్కు మిగిల్చింది ఇదన్నమాట. ఆయనకేమో కీర్తికావాలి.. మిగిలినవాళ్లు మట్టి తిని బతకాలి కాబోలు. ఆయనగారు ఎడాపెడా దానధర్మాలు చేసి యాచకులను పెంచాడు కానీ, యాచకులే లేకుండా చేయగలిగాడా?! సరిసరి.. ఇకనుంచి రాజ్యంలో కొత్త శాసనాలు అమలులోకి వస్తాయి" అని ప్రకటించాడు. ఆనాటినుంచి రాజ్యంలో దేవమాన్యాలు రద్దయ్యాయి. దీపారాధనలకు చమురు కొనడానికి కూడా ఆదాయాలు సరిపోక చాలా గుళ్లలో గబ్బిలాలు ఎగరసాగాయి. అగ్రహారాలపై కవిపండితుల హక్కుభుక్తాలు వెనక్కి వెళ్లిపోయాయి. సత్రాలు మూతపడ్డాయి. దానమిచ్చేవాడు, పుచ్చుకునేవాడు ఇద్దరూ పన్ను చెల్లింపుదారులే అయ్యారు. రాజ్యంలో జరుగుతున్న ఈ అవకతవకలన్నీ పట్టపురాణి చారుమతి చెవిన పడ్డాయి. ఒకనాడామె రాజును చేరవచ్చి..

"ప్రభూ! సిరులు పాదరసం లాంటివి. పట్టబోతే చెల్లాచెదురుగా ఎటుపోతాయో చెప్పలేం. యౌవనం ప్రవాహవేగం కలది. జీవితం క్షణభంగురం అని తెలుసుకుని, దానధర్మాలు చేయనివాడు స్వర్గద్వారాలను చేరుకోలేడు. పైగా ముదిమి వయసులో అనేక రోగాలపాలై నరకాన్ని అనుభవించి, మరణిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. అందులోనూ విక్రమార్కుని వంటి ధర్మాత్ముని కడుపున పుట్టి మీరింత పిసినిగొట్టుగా మారడం ఎందుకు?" అని హితబోధ చేసింది. కీర్తికేతుడు ఆమెవంక చిరాకుగా చూశాడు.

"ఆదాయం లేని రాజ్యాన్ని పాలించడం ఎంత కష్టమో నీకు తెలుసా?!" అని తీవ్రంగా ప్రశ్నించాడు.

"ధనానికి మీకు లోటేముంది ప్రభూ! మీ తండ్రిగారు మీతో చెప్పని రహస్యం ఒకటి ఉంది. మన పెరటిలో కల్పవృక్షం ఉంది. మీ కుమారుని తరం వరకు ఆ కల్పవృక్షం మనకు కావాల్సినవన్నీ సమకూరుస్తుందని దేవేంద్రుడు వరమిచ్చాడట" అని చెప్పిందామె. ఆమె మాటలతో కీర్తికేతుని కన్నులు విప్పారాయి.

"ఇకనైనా మీ తండ్రితాతలు ఆచరించిన సంప్రదాయాలను మీరూ కొనసాగించండి ప్రభూ!" అన్నది రాణి వేడుకోలుగా. కానీ, కీర్తికేతుడు ఆమె మాటలు తోసిపుచ్చాడు.

"కల్పవృక్షం ఉన్నది.. దేశంలో ముష్టివాళ్లను పెంచి పోషించడానికా?! దానితో చాలా పనులున్నాయి. సైన్యాన్ని అభివృద్ధి పరచాలి. దండయాత్రలు నిర్వహించి, దేశాన్ని పెంచుకోవాలి. ఇవన్నీ నీకు చెప్పినా అర్థం కావు. మాట్లాడకుండా ఊరుకో" అన్నాడు. చారుమతి చేసేదేమీ లేక కన్నీరు నింపుకొన్నది.

కీర్తికేతునికి పదహారేళ్ల వయసున్న ఓ కుమారుడున్నాడు.. అతని పేరు విజయభాస్కరుడు. వయసులో చిన్నవాడైనా తాతకంటే దయామయుడు. అడిగినవారికి లేదనకుండా దానమివ్వడంలో ఆయనను కూడా మించిపోయాడు. తండ్రికి తెలియకుండా రోజూ ఖజానా నుంచి కొంత ధనం తీసుకుపోయి, దారిలో కనిపించే పేదసాదలకు పంచిపెడుతుండే వాడు. మొదట్లో ఆటగా మొదలైన ఆ అలవాటు ఆ కుర్రవాడికి క్రమంగా వ్యసనంగా మారిపోయింది. కోశాగారంలో పెద్దయెత్తున ధనం మాయమవ్వడం కీర్తికేతుని దృష్టికి వచ్చింది. అధికారులను పిలిచి విచారించగా.. దానికి కారణం తన కుమారుడే అని తెలిసింది.

"యువరాజు నుంచి ఎవరెవరు దానాలు తీసుకున్నారో వాళ్లందరినీ ఖైదు చేయండి" అని ఆజ్ఞాపించాడు. 'చిత్తం ప్రభూ!' అంటూ ఆ భటులు వెళ్లిన కొద్దిసేపటికే మరికొందరు వచ్చి.. అతనికో దుర్వార్త చెవిన వేశారు. "యువరాజుల వారు ఇందాకా కల్పవృక్షం వద్దకు వెళ్లారు మహారాజా! తాను బతికి ఉన్నంతకాలం ధర్మపరులైన వారిని సేవించి, స్వర్గానికి తిరిగివెళ్లమని వృక్షదేవతను ప్రార్థించారు. చూస్తుండగానే కల్పవృక్షం ఆకాశానికి ఎగిరిపోయింది. చిన్నవేరు ముక్కకూడా మిగలకుండా పెద్ద గొయ్యి మాత్రమే మిగిలింది" అని చెప్పారు. ఆ వార్త వింటూనే కీర్తికేతుడు కుప్పకూలిపోయాడు. తన ఆశలన్నీ ఆవిరి చేసిన కొడుకుపైన, అతణ్ని అలా తయారుచేసిన భార్యపైనా విపరీతమైన క్రోధం కలిగింది. ఆ ఆవేశంలో..

"తల్లీ కొడుకులిద్దరినీ దూరంగా అడవిలోకి తీసుకుపోయి వధించండి. వాళ్లిద్దరి నెత్తురంటిన కత్తి చూసేవరకూ నాకు శాంతిలేదు" అని భటులను ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞను అతిక్రమించే అవకాశం లేదు కనుక, భటులు వాళ్లిద్దరినీ బంధించారు. దూరాన ఉన్న అడవిలోకి తీసుకువెళ్లి, వధ్యశిలపైకి చేర్చారు. "మహారాణీ! మా ఉద్యోగధర్మం నిర్వర్తిస్తున్నాం. మమ్మల్ని మన్నించడమ్మా!" అని వేడుకున్నారు.

"నాయనా! దయచేసి నా కొడుకుకంటే ముందుగా నన్ను వధించండి" అని కోరుకుంది మహారాణి.. తల్లిమనసు కావడం మూలాన. "ఎందుకమ్మా! నేను మాత్రం నీ మరణాన్ని తట్టుకోగలనా? మనకు ఆయువుంటే ఈ కత్తి మనల్నేమీ చేయలేదు" అని ఊరడించబోయాడు విజయభాస్కరుడు. అతడి మాటలు నిజం చేస్తూ సరిగ్గా ఆ సమయంలోనే అక్కడికో సింహం వచ్చింది. సైనికులపై పడి బీభత్సం సృష్టించసాగింది. విజయభాస్కరుడు కట్టుతాళ్లు తెంచుకునే లోపల సైనికులందరినీ చంపి ఎటో వెళ్లిపోయింది సింహం. ఇటువంటి సన్నివేశాలు చూసినప్పుడే 'దైవఘటన' అంటుంటారు పెద్దవాళ్లు. చంపడానికి వచ్చినవాళ్లంతా చంపబడ్డారు. చనిపోవాల్సిన వాళ్లిద్దరూ బతికారు. విజయభాస్కరుడు తన తల్లిని తీసుకుని, తమను నరకడానికి సైనికులు తెచ్చిన కత్తిని ధరించి.. ఆ అడవినుంచి బయలుదేరాడు. ఉజ్జయినికి పెడగా తల్లీకొడుకులిద్దరూ చాలాదూరం నడిచారు. ఎండ కన్నెరుగని సుకుమారి కావడంతో మహారాణికి ఎక్కువదూరం నడిచేసరికి కాళ్లు బొబ్బలెక్కాయి.

"నాయనా! ఇక నాకు నడిచే ఓపిక లేదు. నన్నిక్కడే వదిలేసి, చీకటి పడేలోపుగా నువ్వు ఏదైనా సురక్షితమైన ప్రాంతానికి చేరుకో" అని ఎంతగానో చెప్పి చూసింది.

విజయభాస్కరుడు ససేమిరా అంగీకరించలేదు.

"ఆయువున్నంత వరకు అడవిలో ఉన్నా, నగరంలో ఉన్నా ఒకటే. ప్రాణభయంతో తల్లిని నట్టడవిలో విడిచిపెట్టి చరిత్రహీనుణ్ని కాలేను" అన్నాడు. తల్లికోసం కొన్ని పళ్లు, దుంపలు, మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. ఒక పొదరింటికి సమీపంలో కొంతచోటు శుభ్రంచేసి, తల్లిని నిద్రించమని తాను కాపలా కూర్చున్నాడు. చీకటి దట్టమైంది. సుమారుగా అర్ధరాత్రి కావస్తుండగా అక్కడ మనుషుల అలికిడి వినిపించింది. వాళ్లిద్దరూ ఉన్న పొదరింటికి అవతలి వైపున నలుగురు దొంగల గుంపు ఒకటి వచ్చింది. వాళ్లో పన్నెండేళ్ల బాలికను ఒక బుట్టలో పెట్టుకుని తీసుకువచ్చారు. కాగడాల వెలుతురులో ఆ పొదరింటి మాటున ఉన్న ఒక తలుపు తెరుచుకుని, వాళ్లంతా లోనికి వెళ్లడం విజయభాస్కరుడు గమనిస్తూనే ఉన్నాడు. దాదాపు ఒక ఘడియ తరువాత ఆ దొంగలు బయటికి వచ్చారు.

"ఒరేయ్! రేపు పౌర్ణమి. ఆ చిన్నదాన్ని రేపే అమ్మవారికి బలివ్వాలి. రేపు చీకటిపడే సమయానికి తిరిగి వద్దాం" అన్నాడు దొంగల నాయకుడు. "సరే దొరా!" అంటూ దొంగలందరూ ఎక్కడి వాళ్లక్కడికి వెళ్లిపోయారు. అంతా సద్దుమణిగిందని అనుకున్న తరువాత విజయభాస్కరుడు మెల్లిగా ఆ పొదరింటి తలుపు తెరిచాడు. అదో భూగృహం. లోపలికి మెట్లున్నాయి. చీకటిలో తడుముకుంటూ లోపలికి వెళ్లిన తరువాత అనేక గదులున్నాయి. మణులు వెలుగుతున్నాయి. ఆ వెలుగులో అపార ధనరాశులు కనిపించాయి. ఓ పక్కగా ఇందాక తెచ్చిన అమ్మాయి కట్టిపడవేసి ఉంది. ఆ గదులకు మధ్యలో ఒక ఎత్తయిన వేదికమీద కాళికాదేవి దర్శనమిచ్చింది. రక్తం కారుతున్న నాలుక బయటికి చాపి, ఎర్రటి కన్నులు విప్పార్చి చూస్తూ భయం గొలిపేలా ఉన్నది దేవత. విజయభాస్కరుడు అమ్మవారి ముందుకు వెళ్లాడు.

"నువ్వు బిడ్డల్ని కన్న తల్లివా? ఎందుకు వేశావమ్మా ఈ వేషం?! నీ బిడ్డలు తప్పు చేస్తుంటే వద్దని వారించాల్సింది పోయి, మరింత ప్రోత్సహిస్తున్నావా? నీకింత రక్తదాహమేంటి?!" అని దేవతను ప్రశ్నించాడు. అంతలోనే ఒక నిర్ణయానికి వచ్చి.. "నువ్వంటూ లేకపోతే తప్ప.. ఈ బలులు ఆగవు" అంటూ సర్రున కత్తి దూశాడు. అప్పుడు విగ్రహం నుంచి మాటలు వినిపించాయి.

"ఆగు కుమారా! దేవతాద్రోహానికి ఒడిగట్టకు. నువ్వు చెప్పినట్లే ఇకనుంచి నేను బలులు అంగీకరించను. కేవలం కందమూలాలు మాత్రమే ఆరగిస్తాను. నన్ను రక్షించు" అన్నది కాళికాదేవి.

ఆ మాటలతో విజయభాస్కరుడు కరవాలాన్ని పక్కన పెట్టాడు.

# కోట్లాది మంది కస్టమర్లకు ఆ బ్యాంకు గుడ్‌న్యూస్..



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై వడ్డీ రేట్లను సవరించింది. యూనియన్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, కొత్త వడ్డీ రేట్లు జూన్ 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 నుండి 45 రోజుల మధ్య కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిలపై సాధారణ ప్రజలకు 3.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఇప్పుడు 46 రోజుల నుండి 90 రోజుల మధ్య పై 4.50 శాతం వడ్డీ రేటు అందుబాటులో..యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై వడ్డీ రేట్లను సవరించింది. యూనియన్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, కొత్త వడ్డీ రేట్లు జూన్ 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 నుండి 45 రోజుల మధ్య కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిలపై సాధారణ ప్రజలకు 3.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఇప్పుడు 46 రోజుల నుండి 90 రోజుల మధ్య %ఖీణ%పై 4.50 శాతం వడ్డీ రేటు అందుబాటులో ఉంది. ఇది 91 రోజుల నుండి 180 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలపైలపై 4.80 శాతం వడ్డీని అందిస్తోంది. 181 రోజుల నుండి 1 సంవత్సరం కంటే తక్కువ ఎఫ్‌డీకి 6.25 శాతం వడ్డీ లభిస్తుంది.సీనియర్ సిటిజన్లు సాధారణ రేట్లు కాకుండా 0.50% అదనపు వడ్డీని పొందుతున్నారు. సీనియర్ సిటిజన్లకు 399 రోజులకు గరిష్టంగా 7.75 శాతం వడ్డీ రేటును అందిస్తారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై వడ్డీ రేట్లను సవరించింది. యూనియన్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, కొత్త వడ్డీ రేట్లు జూన్ 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 నుండి 45 రోజుల మధ్య కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిలపై సాధారణ ప్రజలకు 3.5 శాతం వడ్డీ రేటును అందిసోహాపర్ సీనియర్ సిటిజన్లకు బ్యాంక్ 0.75 శాతం ఎక్కువ వడ్డీని అందిస్తోంది. 399 రోజుల ఎఫ్‌డీపై గరిష్ట వడ్డీ రేటు 8 శాతం.

7 నుంచి 14 రోజులకు సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 4 శాతం15 నుంచి 30 రోజులు %-% సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 4 శాతం31 నుంచి 45 రోజులకు సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 4 శాతం46 నుంచి 90 రోజులకు సాధారణ ప్రజలకు 4.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 5 శాతం91 రోజుల నుంచి 120 రోజులకు సాధారణ ప్రజలకు 4.80 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 5.30 శాతం.121 రోజుల నుంచి 180 రోజులకు సాధారణ ప్రజలకు 4.90 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 5.40 శాతం.181 రోజుల నుంచి 1 సంవత్సరం వరకు సాధారణ ప్రజలకు 6.25 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 6.75 శాతం.1 సంవత్సరం నుంచి 398 రోజులకు సాధారణ ప్రజలకు 6.75 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7.25 శాతం.399 రోజులకు సాధారణ ప్రజలకు 7.00 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7.50 శాతం.400 రోజుల నుంచి 2 సంవత్సరాలకు సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7.75 శాతం.2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 6.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7 శాతం.

3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 6.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7 శాతం.5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 6.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7 శాతం.

# వ్యాపారం

## వామ్మో.. స్టాక్ మార్కెట్‌లో క్లెయిమ్ చేయని సొమ్ము ఎన్ని కోట్లుందో తెలుసా?



ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్) వివరాల ప్రకారం.. క్లెయిమ్ చేయని పెట్టుబడులు 2023 మార్చి నాటికి షేర్లలోనే రూ. 25 వేల కోట్లు ఉన్నాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు, ఎల్ఐసీ దగ్గర రూ.21,500 కోట్లు, పీఎఫ్ లో రూ.48 వేల కోట్లు, బ్యాంకులలో రూ.62 వేల కోట్లు ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి.%భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి ఒక్కరూ వివిధ మార్గాలలో పెట్టుబడులు పెడతారు. బ్యాంకులలో డిపాజిట్లు చేస్తారు. పాలసీలు తీసుకుంటారు. ఇలా ఆర్థిక మార్కెట్ లో వివిధ పద్ధతులలో తమ డబ్బును ఇన్వెస్ట్ చేస్తారు. కొందరు వీటిని సక్రమంగా నిర్వహించి చివరిలో రాబడి పొందుతారు. మరికొందరు మధ్యలోనే వదిలేస్తారు. ఇలా మధ్యలో వదిలేసిన పెట్టుబడులు, బ్యాంకు ఖాతాలు, షేర్లతో పాటు చిరునామా, నామినీ వివరాలు సక్రమంగా లేకపోవడం వల్ల చాలా డబ్బు నిద్రాణ స్థితి (క్లయిమ్ చేయనిది)లో ఉండిపోతోంది.ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్) వివరాల ప్రకారం.. క్లెయిమ్ చేయని పెట్టుబడులు 2023 మార్చి నాటికి షేర్లలోనే రూ. 25 వేల కోట్లు ఉన్నాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు, ఎల్ఐసీ దగ్గర రూ.21,500 కోట్లు, పీఎఫ్ లో రూ.48 వేల కోట్లు, బ్యాంకులలో రూ.62 వేల కోట్లు ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి.అవగాహన లేకపోవడం.. ఫైనాన్షియల్ మార్కెట్ లోకి చాలా మంది పెట్టుబడిదారులు వస్తున్నారు. కానీ నిబంధనలపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన ఉండడం లేదు. కంపెనీలు, కస్టోడియన్లకు తమ లేటెస్ట్ కాంటాక్ట్ వివరాలను తెలపడం లేదు.చిరునామా మార్పు.. బదిలీలు, కమ్యూనికేషన్ చిరునామాలలో మార్పులు కాంటాక్ట్ కోల్పోవడానికి కారణమవుతున్నాయి. వీటి వల్ల డివిడెండ్ నోటీసులు, ఖాతా స్టేట్‌మెంట్లు వారికి చేరడం లేదు.పనిచేయని ఖాతాలు.. పెట్టుబడులకు లింక్ చేయబడిన డోర్మాంట్ బ్యాంక్ ఖాతాలు, ఇన్‌యాక్టివ్ డీమ్యాట్ ఖాతాల వల్ల కొన్ని పెట్టుబడులు క్లెయిమ్ చేసుకోవడం కుదరడం లేదు.

పెట్టుబడిదారుల మరణం.. కొందరు పెట్టుబడిదారులకు సరైన వారసత్వ ప్రణాళిక ఉండడం లేదు. తమ పెట్టుబడి విషయాన్ని నామినీలకు తెలియజేయడం లేదు. ఇలాంటి సందర్భాల్లో పెట్టుబడిదారుడు మరణిస్తే, ఆయా పెట్టుబడులు క్లెయిమ్ చేయడం కుదరడం లేదు.ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లు.. షేర్ మార్కెట్ లో లావాదేవీలకు డీమ్యాట్ ఖాతా కీలకం. చాలామంది ఇన్వెస్టర్లు తమ పాత ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లను కలిగి ఉంటున్నారు. ఈ పద్ధతి క్లెయిమ్ చేయని డివిడెండ్లకు దారి తీస్తుంది.క్లెయిమ్ చేయని పెట్టుబడులు వల్ల ఇన్వెస్టర్లకు నష్టం కలిగిస్తాయి. అలాగే ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందిగా మారతాయి. నిద్రాణమైన ఖాతాలు వాటిని నిర్వహించే కంపెనీలకు వనరులను దెబ్బతీస్తాయి. తద్వారా మార్కెట్ సామర్థ్యం కూడా దెబ్బతింటుంది.

మ్యూచువల్ ఫండ్స్.. క్లయిమ్ చేయని సొమ్ము 2023 మార్చి నాటికి మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు ఉంది. కొందరు ఇన్వెస్టర్లు చిన్న పెట్టుబడులను మర్చిపోవడం, సిప్ పెట్టుబడులను ఖాతా మూసివేయకుండా ఆపేయ్యడం, నామినీ వివరాలు లేకపోవడం దీనికి కారణం.బీమారంగం.. బీమా రంగం కూడా క్లయిమ్ చేయని పెట్టుబడుల సవాల్ ను ఎదుర్కొంటుంది.

పాలసీదారులు తమ చిరునామాలను అప్‌డేట్ చేయకపోవడం, మెచ్యూరిటీ ప్రయోజనాలపై అవగాహన లేకపోవడం, పాలసీ డాక్యుమెంట్లను పోగొట్టుకోవడం తదితర కారణాలతో ఈ సమస్య ఏర్పడుతోంది. ఎల్ఐసీ వద్ద రూ. 21,500 కోట్లు, ప్రైవేట్ బీమా సంస్థల వద్ద కూడా భారీగా క్లయిమ్ చేయని మొత్తం ఉందని సమాచారం.ప్రావిడెంట్ ఫండ్.. ఉద్యోగులు ప్రతి నెలా తమ జీతంలో కొంత మొత్తం పీఎఫ్ కు చందాగా చెల్లిస్తారు.

# రోహిత్‌కు బిగ్ షాకిచ్చిన ఐసీసీ.



రోహిత్ శర్మ కెప్టెన్సీలో, భారత జట్టు ఫైనల్లో న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఈ టైటిల్ మ్యాచ్‌లో రోహిత్ అత్యధికంగా 76 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా కూడా ఎంపికయ్యాడు. కానీ, ఐసీసీ అతనికి టోర్నమెంట్‌లోని ఉత్తమ జట్టులో స్థానం ఇవ్వలేదు. : ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసింది. టీం ఇండియా 12 సంవత్సరాల తర్వాత మరోసారి ఈ ట్రోఫీని గెలుచుకుంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత జట్టు మరోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో కెప్టెన్ రోహిత్ అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయానికి స్టార్‌గా నిలిచాడు. ఈ విజయం పట్ల దేశం మొత్తం రోహిత్, టీం ఇండియాను అభినందిస్తున్న తరుణంలో, ఐసీసీ ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. టోర్నమెంట్ ముగిసిన ఒక రోజు తర్వాత ఐసీసీ టోర్నమెంట్ ఉత్తమ జట్టును ప్రకటించింది. కానీ, ఛాంపియన్ కెప్టెన్ రోహిత్ అందులో చోటు దక్కించుకోలేదు.

రోహిత్‌కు ఎందుకు స్థానం దక్కలేదు?

మార్చి 9 ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్‌లో టీమిండియా న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ 76 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దాని ఆధారంగా టీం ఇండియా 252 పరుగుల లక్ష్యాన్ని సాధించి వరుసగా రెండో టైటిల్‌ను గెలుచుకుంది. ఈ ఇన్నింగ్స్‌కు రోహిత్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా కూడా ఎంపికయ్యాడు. కానీ, ఒక రోజు తర్వాత, ఐసీసీ టోర్నమెంట్ జట్టును ఎంపిక చేసినప్పుడు, రోహిత్‌ను కెప్టెన్‌గా చేయలేదు. కానీ, 12 మంది ఆటగాళ్లలో చేర్చలేదు. నిజానికి, ఫైనల్‌కు ముందు ఈ టోర్నమెంట్‌లో భారత కెప్టెన్ బ్యాట్ ఎక్కువ పరుగులు చేయకపోవడంతో రోహిత్‌కు స్థానం లభించలేదు. మొత్తం టోర్నమెంట్‌లో రోహిత్ 5 ఇన్నింగ్స్‌లలో 180 పరుగులు మాత్రమే చేశాడు. ఇటువంటి పరిస్థితిలో, ఓపెనర్‌గా జట్టులో అతని స్థానాన్ని కనుగొనడం కష్టం. టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు సాధించిన రచిన్ రవీంద్ర, ఆఫ్ఘనిస్తాన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్‌లను ఓపెనర్లుగా ఎంపిక చేశారు. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్‌కు చోటు దక్కలేదు.

టీమిండియా నుంచి ఆరుగురు ఆటగాళ్లు..

ఇటువంటి పరిస్థితిలో, ఐసీసీ మిచెల్ సాంట్నర్‌ను ఈ జట్టుకు కెప్టెన్‌గా నియమించింది. న్యూజిలాండ్ కెప్టెన్ సాంట్నర్ తన జట్టును అద్భుతంగా నడిపించడమే కాకుండా టోర్నమెంట్‌లో 9 వికెట్లు పడగొట్టాడు. ఈ రేసులో నాల్గవ స్థానంలో నిలిచాడు. మిగిలిన ఆటగాళ్ల విషయానికొస్తే, టీమిండియా నుంచి 6గురు ఆటగాళ్లకు ఇందులో స్థానం లభించింది. టాప్-మిడిల్ ఆర్డర్‌లో, టీమిండియా ఆత్మలుగా పేరుగాంచిన విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఎంపికయ్యారు. అదే సమయంలో, బౌలింగ్‌లో అద్భుతాలు చేసిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, పేసర్ మహ్మద్ షమీ కూడా చోటు దక్కించుకున్నారు. కాగా, అక్షర్ పటేల్ 12వ ఆటగాడిగా ఎంపికయ్యాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ: టీం ఆఫ్ ది టోర్నమెంట్..

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర, ఇబ్రహీం జాద్రాన్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మాట్ హెన్రీ, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్.

# క్రీడలు

## ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాడు.. కట్‌చేస్తే.. కెప్టెన్‌గా ప్రమోషన్ కొట్టేసిన టీమిండియా ఆల్ రౌండర్?




2025: ఛాంపియన్స్ ట్రోఫీలో అక్షర్ పటేల్ బ్యాట్, బంతి రెండింటిలోనూ అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు అతనికి మరో పెద్ద బాధ్యత లభించవచ్చు అని తెలుస్తోంది. అతను ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా నియమితులయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించిన ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌కు మరో శుభవార్త అందుతున్నట్లు కనిపిస్తోంది. అతను ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ కాబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ రాబోయే సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీకి అక్షర్ పటేల్, సీనియర్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్ ఇద్దరూ పోటీ పడుతున్నారు. అయితే, ఈ రేసులో గుజరాత్ ఆటగాడు అక్షర్ పటేల్‌కు కాస్త పైచేయి సాధించినట్లు కనిపిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత, ఫ్రాంచైజీ అధికారులు రాబోయే కొద్ది రోజుల్లో తమ కొత్త కెప్టెన్ పేరును ప్రకటిస్తారని భావిస్తున్నారు. దీనికి ముందు, ఢిల్లీ క్యాపిటల్స్ తమ మొదటి రెండు మ్యాచ్‌ల కోసం విశాఖపట్నం వెళ్లే ముందు ఢిల్లీలో ఒక చిన్న శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయనుంది. అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, దక్షిణాఫ్రికాకు చెందిన ట్రిస్టన్ స్టబ్స్, ఆస్ట్రేలియా ఆటగాళ్ళు జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, మిచెల్ స్టార్క్ మార్చి 17, 18 తేదీలలో విశాఖపట్నంలో సమావేశమవుతారు. అయితే, రాహుల్ భార్య అతియా శెట్టి గర్భవతిగా ఉన్నందున ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడకపోవచ్చు అని తెలుస్తోంది. ఇది వారి మొదటి బిడ్డ పుట్టిన తేదీపై ఆధారపడి ఉంటుంది.

# వేగం... ఓ వ్యసనం! వీడితేనే... పదిలం!!

**చేతిలో స్టీరింగ్... కాలి కింద యాక్సిలేటర్... నరాల్లోకి మైకం మత్తులా కమ్మేస్తుంది... రోడ్డుపై వాహనం వందమైళ్ల వేగంతో దూసుకెళ్తుంది... ఆ అంతులేని వేగం అదుపు తప్పినవేళ... కారు, బైక్ తలకిందులవుతుంది... దేన్నైనా బలంగా ఢీకొడుతుంది... పడుచు ప్రాయానికి నూరేళ్లు నిండుతాయి... ఒకటా.. రెండా.. ఎక్కడో ఒకచోట నిత్యం ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి... అయినా కుర్రకారు వాటి నుంచి పాఠాలు నేర్వరే! ఇంతకీ వీళ్లిలా రెచ్చిపోతూ కన్నవాళ్లకు గర్భశోకం మిగల్చడానికి దారితీసే కారణాలేంటి? యువతని ప్రమాదాలవైపు డ్రైవ్ చేసే అంశాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? మానసిక నిపుణులతో చర్చించాం. వారిచ్చిన సలహాలు.. అభిప్రాయాలు ఇవిగో.**

బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపుతప్పి ఇద్దరు బీటెక్ కుర్రాళ్లు మృత్యువాత గుండెను మెలిపెట్టే ఇలాంటి సంఘటనలు రోజూ చూస్తున్నాం, వింటున్నాం. యువతకి థ్రిల్ కలిగించే వేగం ఎన్నో ప్రాణాల్ని కబళిస్తూనే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి నాలుగు మరణాల్లో ఒకటి రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తోంది. అందులోనూ 15నుంచి 30 ఏళ్ల వయసువారే అత్యధికులవడం విషాదం. భారత్‌లో అయితే రోడ్డుప్రమాదం కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు. అసలే కుర్రతనం... ఆపై యవ్వనాన్ని కవ్వించేలా క్షణాల్లో వంద కిమీల వేగం అందుకునే అత్యాధునిక కార్లు, బైక్‌లు. థ్రిల్, ఉత్సుకత, సాహసం పేరేదైతేనేం... దూసుకెళ్లడం షురూ. వంద కిలోమీటర్ల వేగంతో వెళ్తూ సడెన్‌గా బ్రేక్ కొట్టడం, సైడ్ పార్కింగ్ రాడ్‌ని రోడ్డుకి రాపాడిస్తూ నిప్పురవ్వలు రాజేయడం, అర్ధరాత్రి రేసింగ్‌లు... మద్యం, మత్తుపదార్థాలు తీసుకొని రోడ్డెక్కడాలు. వీటిలో అంతులేని ఆనందం వెతుక్కోవాలని చూస్తున్నారే తప్ప క్షణం ఏమరపాటులో పరలోకం చేరతామనే ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారు యువత.



**స్టీరింగ్ ముందు :** ద్విచక్రవాహనం ఎక్కిన, స్టీరింగ్ పట్టుకున్న ప్రతి ఒక్కరూ ప్రమాదానికి గురవుతారా? వందమైళ్ల వేగంతో దూసుకెళ్తారా? 'కానేకాదు కాదు.. ఇంపల్సివ్ నేచర్ (దుందుడుకు స్వభావం) ఉన్నవారు మాత్రమే ఈ తరహా దుస్సాహసానికి ఒడిగట్టి ప్రమాదాల బారిన పడతారు' అంటారు సైకాలజిస్టు డా.టీఎస్‌రావు. వాళ్లకు ముందూ వెనకా ఆలోచన ఉండదు. వాహనం వేగంగా నడిపితే ఒకరకమైన థ్రిల్‌కి గురవుతారు. తర్వాత పరిణామాల గురించి అస్సలు ఆలోచించరు. సహజంగా మనిషిలో ఆలోచనల మెదడు, భావోద్వేగాల మెదడు ఉంటుంది. ఫీలింగ్ బ్రెయిన్ పాళ్లు ఎక్కువగా ఉన్నవారు అత్యుత్సాహాన్ని మాత్రమే కోరుకుంటారు. దీనికితోడు మద్యం, మత్తుపదార్థాలు తీసుకుంటే మనసు, శరీరం రెండూ నియంత్రణ కోల్పోతాయి.

**ఎందుకిలా? :** 'తాగుడు, పేకాటలాగే ర్యాష్ డ్రైవింగ్ కూడా వ్యసనమే' అంటారు మరో మానసిక నిపుణురాలు గీతా చల్లా. ఈ వ్యసనానికి లోనైన వాళ్లలో భయం, భక్తి ఏమీ ఉండదు. కారు పోతే కొత్త కారు వస్తుంది. డబ్బుతో దేన్నైనా మేనేజ్ చేయొచ్చనే అతి ఆత్మవిశ్వాసం. దాంతో తాగి డ్రైవ్ చేయడం, పొద్దంతా నిద్రపోయి రాత్రుళ్లు జల్సాలు చేయడం.. స్పీడ్ డ్రైవింగ్, రేసింగ్‌లో పాల్గొనడం తప్పు కాదనే భ్రమలో ఉంటారు. ఒకవేళ ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి.. ప్రసార మాధ్యమాల్లో విపరీతమైన ప్రచారం జరిగినా వీళ్లలో చిన్నపాటి మార్పు రాదు అంటారు గీతా. వ్యక్తిగతంగా ఎలాంటి బరువు బాధ్యతలు లేకపోవడం.. కన్నవాళ్ల అతిగారాబం. ఇంకొందరు పిల్లలు నయానోభయానో తల్లిదండ్రులను ఒప్పించి కార్లు, బైక్ కొనేలా చేస్తుంటారు. డబ్బున్నవాళ్లే కాదు.. పేదవారిలో సైతం ఈ తరహా స్వభావం ఉన్న కుర్రకారు లేకపోలేదు. స్నేహితులు, సహాధ్యాయుల ప్రభావం వీరిపై బలంగా పనిచేస్తుంది. వాహనాల్ని వేగంగా నడిపిస్తేనే మజా అనుకుంటారు. స్పీడ్ డ్రైవింగ్ ఇష్టం లేకపోయినా స్నేహితుల ఒత్తిడికి తలొగ్గి వారితో జత కూడి ప్రాణాలు కోల్పోతున్నవారెందరో. 'యవ్వనంలో శారీరకంగా సంభవించే మార్పులు సైతం ఈ ధోరణికి కారణం అవుతాయి. శరీరంలోని కీలక హార్మోన్లలో ఎడ్రినలిన్ ఒకటి. దీన్నే 'ఫైట్ ఆఫ్ ఫ్లైట్ హార్మోన్' అంటారు. శరీరానికి ఉద్రేకం కలిగినపుడు ఈ హార్మోను విడుదలవుతుంది. కండరాలు బిగుసుకుంటాయి. రక్తప్రసరణ పెరుగుతుంది. శరీరం నొప్పులు నీరసం, బాధల్ని తాత్కాలికంగా విదుల్చుకుంటుంది. దీనివల్ల ఒక ప్రశాంతత, హాయి కలుగుతుంది.. ఈ హాయికి అలవాటుపడితే రాష్ డ్రైవింగ్ వ్యసనం ముదురుతుంది' అని మరో కోణం వివరిస్తారు టీఎస్ రావు.

**ఏం చేయాలి?**

ఒక ప్రమాదంలో ఒకరు చనిపోతే మొత్తం కుటుంబమే విషాదంలో మునిగిపోతుంది. పిల్లలపైనే ప్రాణాలు పెట్టుకున్న తల్లిదండ్రుల బాధైతే వర్ణనాతీతం. ఈ ప్రమాదాల్ని అరికట్టాలంటే ఏం చేయాలి? బాల్యం నుంచే పిల్లలకు డ్రైవింగ్, నిబంధనల పట్ల అవగాహన కల్పించాలి. 12 నుంచి 18 ఏళ్లు డ్రైవింగ్‌కి సరైన వయసు. తల్లిదండ్రులు, స్నేహితులు, గురువులు..వారిని ఉత్తమ చోదకులుగా తీర్చిదిద్దాలి. రవాణాశాఖ, పోలీసులు రోడ్డుభద్రతా వారోత్సవాలు, కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తుంటారు. ఇలాంటివి పాఠాలుగా మార్చి తరగతి గదుల్లోనే బోధించాలి. ఎవరైనా ర్యాష్ డ్రైవింగ్ చేసినా, తాగి పట్టుబడ్డా ఇంకోసారలా చేయకుండా వారిలో పశ్చాత్తాపం కలిగేలా చేయాలి. వెబ్‌సైట్లలో, రోడ్డు కూడళ్లలో వారి ఫొటోలు పెడుతుండాలి. తప్పు చేస్తే శిక్ష వెంటనే అమలు చేయాలి. ఇంటికి చలానాలు పంపిస్తాం, తర్వాత చూస్తాం.. అంటే తప్పు చేసే వారిలో ఒకరకమైన నిర్లిప్తత, తేలికభావం వస్తుంది. సమ వయస్కులు, సినిమా తారలు.. సమాజంపై అత్యధిక ప్రభావం చూపిస్తారు. దుందుడుకు స్వభావం ఉన్నవాళ్లకు వీరితో పాఠాలు చెప్పించాలి. తాగితే రోడ్డుమీదకు రావొద్దు. రోడ్డుమీదికొచ్చినా వేగాన్ని నియంత్రించేలా కారు, బైక్ ఏర్పాట్లుండాలి. దానికన్నా ముందు వాహనం తాళంచెవి ఇచ్చేముందే కన్నవాళ్లు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి. రాత్రి 11 నుంచి తెల్లవారు జామున 4 ప్రమాదాలు అత్యధికంగా జరిగే కాలం. అత్యవసరమైతే తప్ప ఈ సమయంలో వాహనాలు బయటికి తీయొద్దు. అతివేగం ఇష్టపడేవారు సాధ్యమైనంతగా వాటిని నడపకుండా దూరంగా ఉండాలి. స్పీడోమీటరుపై కుటుంబసభ్యుల ఫొటోలు అతికించుకోవాలి.

# గెలవడానికి... ఫెయిల్యూర్ సీవీ

డిగ్రీలు చేతికొచ్చింది మొదలు.. అర్హత, అనుభవాలతో చక్కని రెజ్యూమ్ క్రియేట్ చేసుకుంటారు. కానీ, మీరెప్పుడైనా ఫెయిల్యూర్ సీవీ (కర్యులమ్ వీటా) క్రియేట్ చేసుకున్నారా? 'ఏంటిది.. ఉద్యోగాల వేటలో ఉన్నప్పుడు శుభం పలకకుండా.. ఓటములతో కూడిన ఫెయిల్యూర్ సీవీ గురించి మాట్లాడతారేంటి?' అనేగా మీ సందేహం. అయితే, మీకు ఫెయిల్యూర్ సీవీ గురించి తెలియదన్నమాట. ఇప్పటికైనా తెలుసుకుని రాసేయండి. చేజిక్కించుకోవాల్సిన మరెన్నో విజయాలకు ఈ సీవీ దారి చూపిస్తుంది. ఈ ఫెయిల్యూర్ సీవీ మీ కోసం మీరు రాసుకునేది. ఒకటి రెండు పేజీల రెజ్యూమ్ మీ కెరీర్‌కి ముందు మాట అయితే.. ఫెయిల్యూర్ సీవీ మిమ్మల్ని మీరు తర్కించుకుని రాసుకునే పుస్తకం అన్నమాట.

**ఎలా క్రియేట్ చేయాలి?**

రెజ్యూమ్‌లో అర్హతలు, వర్క్ ఎక్స్‌పీరియన్స్, మీకు ఉన్న అదనపు అర్హతల గురించి చూడ చక్కగా రాస్తారు. అది చదివిన వారు మీరు రాసిన వాక్యాల మధ్యే ఆలోచించొచ్చు. కానీ, మీకు తెలుసు రెజ్యూమ్ వెనుక జర్నీ గురించి. వాటికి అక్షర రూపం ఇస్తే మీ ఫెయిల్యూర్ సీవీ రూపుదిద్దుకుంటుంది. మీకు ఇంజినీరింగ్‌లో 70 శాతమే ఎందుకు వచ్చింది? ఏడాదిగా ఉద్యోగాల వేటలో ఉన్నా ఎందుకు ఉద్యోగం సాధించలేకపోతున్నారు? ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎందుకు తడబడుతున్నారు? లోపం ఎక్కడుంది?.. లాంటి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే మీకు ఫెయిల్యూర్ సీవీ ఉండాల్సిందే. కాస్త ఓపికతో మీ లోపాల్ని గ్రహించి రాసుకోండి. ఇతరులకు సమర్పించే పత్రం కాదు. మీకు మీరు ఇచ్చుకొనే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇది. నిజాయితీగా నిశిత పరిశీలనతో రాసుకోండి. మీ పరాజయాలు, పరిధుల్ని రాసుకుని, వాటి పక్కనే మీలోని పాజిటివ్ అంశాల్ని జోడించండి. ఎక్కడ లోపం ఉందో విశ్లేషించండి. దీంతో ఉద్యోగాల వేటలో చేసిన తప్పులే మళ్లీ చేయడానికి ఆస్కారం ఉండదు.

**ఏం నేర్చుకోవాలి?**

ఇంటర్వ్యూకి డైనమిక్‌గా రెడీ అయ్యి వెళ్లడానికి ముందే మీరెంత వరకూ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారో తెలుసుకునేందుకు వీలుంటుంది. బలహీనతల్ని వెతికి పట్టుకునేందుకు రాసుకునే పత్రమే ఫెయిల్యూర్ సీవీ. పొందాలనుకునే ఉద్యోగం పట్ల మీరెంత నిబద్ధతతో ఉన్నారో ఇంటర్వ్యూ చేసేవారి కంటే ముందే మీకే తెలుస్తుంది. అంతేకాదు.. గతంలో మీరు చేసిన తప్పుల్ని ఒప్పుకొంటూ.. అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడొచ్చు. మీతో మీరు సెల్ఫ్‌చెక్ చేసుకోవడంతో.. గుర్తుంచుకోవాల్సిన అంశాలు మదిలో బలంగా నాటుకుంటాయి. అప్పటి వరకూ అత్యంత ఎక్కువ ఒత్తిడికి గురి చేసిన ఓటమిపై విజయం మీదవుతుంది.

**అందుకో సమాధానమే!**

ఇంటర్వ్యూల్లో మీరు సాధించిన విజయాలే కాదు. మీకు ఎదురైన ఓటముల గురించీ అడగొచ్చు. వాటిని మీరెలా స్వీకరిస్తారో తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అలాంటప్పుడు మీ నుంచి వచ్చే సమాధానంలో మానసికంగా మీరెంత బలమైన వ్యక్తో తెలుస్తుంది. మీ కంటూ ఓ ఫెయిల్యూర్ సీవీ ఉంటే.. తడుముకోరు. సూటిగా వారి కళ్లలోకి చూస్తూ సమాధానం చెబుతారు. మీరు చేపట్టిన ప్రాజెక్టు ఎందుకు సక్సెస్ కాలేదో వివరిస్తారు. చేసిన పొరపాట్ల నుంచి మీరేం నేర్చుకున్నారో ఆత్మవిశ్వాసంతో చెబుతారు. ఎదుటివారిని నిందించడం మానేసి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదో వివరిస్తారు. దీంతో మీలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతే.. యూ విల్ విన్.

**'రివ్యూ' రాయడమే**

ఓడిపోతున్నామంటే గెలవడానికి ప్రయత్నిస్తున్నట్టే. ఎప్పటికైనా గెలవాలంటే? ఎందుకు ఓడిపోతున్నామో తెలుసుకోవాలి. ఉదాహరణకు చదువుకి తగిన ఉద్యోగం చేయాలనేది మీ కోరిక. ఇంటర్వ్యూల్లో పదే పదే ఫెయిల్ అవుతున్నారంటే.. ఎక్కడో మీరు పసిగట్టలేని లోపం మిమ్మల్ని ఇంటర్వ్యూ గేటు దాటనివ్వడం లేదు. అప్పుడు నిత్యం మీరు ఫార్వర్డ్ చేసే రెజ్యూమ్‌తో పాటు 'సెల్ఫ్ రెజ్యూమ్' క్రియేట్ చేసుకోండి. అది మీ సినిమాకి మీరు రాసుకునే రివ్యూ అన్నమాట. నిజాయితీగా రాస్తే లోపాలు ఎక్కడున్నాయో తెలుస్తాయ్. ఒకవేళ మీ సెల్ఫ్ రెజ్యూమ్‌లో మీకు తప్పులు దొరకకుంటే.. అమ్మకో.. నాన్నకో ఫార్వర్డ్ చేయండి. లేదంటే.. మీ ప్రియ మిత్రులకు పంపండి. సూచనలు కోరండి.



# ఉదుకురక్తానికి గుండెపోటా?



యువత చాలావరకు ఎక్కువసేపు కూర్చొని ఉండే ఉద్యోగాలు చేస్తున్నది. అయితే ఎక్కువ సేపు కూర్చుని ఉండే యువతను వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజుకు 9 గంటలకు పైగా కూర్చుండే ఉద్యోగం గనుక చేస్తే తప్పనిసరిగా కొన్ని అలవాట్లు చేసుకోవాలని చెప్తున్నారు.

ఇటీవల నార్వేజియన్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందులో కూర్చుని 9 గంటలు పనిచేసే వారికి గుండెపోటు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీరు కనీసం రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. గుండెకు మేలు చేసే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రోజుకు తొమ్మిది గంటలు పనిచేసే 36 వేల మంది యువతపై అధ్యయనం చేశారు. వీరిలో శారీరక శ్రమ చేయని వారి గుండె పనితీరు మందగించిందని పేర్కొన్నారు. ఎక్కువ సేపు కూర్చొని ఉండేవారు కచ్చితంగా ప్రతిరోజూ వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# వాట్సాప్ థీమ్ మార్చుకోవచ్చు




రోజురోజుకూ కొత్త అప్‌డేట్స్‌తో యూజర్లను మరింత మెప్పిస్తున్నది వాట్సాప్. తాజాగా మరో సరికొత్త అప్‌డేట్ ఇవ్వనుంది. గ్రీన్ కలర్‌లో ఎప్పుడూ కనిపించే వాట్సాప్ కలర్‌ను ఈ ఫీచర్‌తో మార్చుకోవచ్చు.

ఇన్నాళ్లు వాట్సాప్‌లో వాల్‌పేపర్ మాత్రమే మార్చుకునే సదుపాయం ఉంది. దానికి బదులు ఇప్పుడు థీమ్ కూడా మార్చుకోవచ్చు. వాల్ పేపర్ మార్చుకుంటే చాటింగ్ డిస్‌ప్లే స్క్రీన్ మాత్రమే కనిపిస్తుంది. దీని కోసం ఫొటో అయినా కలర్ బ్యాక్‌గ్రౌండ్ అయినా పెట్టుకోవచ్చు. ఇప్పుడు థీమ్ చేంజ్ వస్తే థీమ్‌ను బట్టి ఐకాన్‌లలోనూ మార్పును గమనించవచ్చు. అంతేకాదు, దీంతోపాటు వాట్సాప్ స్టిక్కర్లను యాప్‌లోనే ఉండేలా.. అంటే ఈమోజీలలాగే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే టెస్ట్ వెర్షన్‌లా గ్రీన్ కలర్ థీమ్‌ను విడుదల చేసింది వాట్సాప్.

స్పందనను బట్టి ఆండ్రాయిడ్ వెర్షన్లలోనూ అందించేందుకు కృషి చేస్తున్నది. సోషల్‌మీడియాకు అనుగుణంగా అప్‌డేట్ అవ్వాలనే ఉద్దేశంతో ఇలా థీమ్స్ మార్చుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వాట్సాప్ వెల్లడించింది.